ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 14, ఏప్రిల్ 2026 16 పేజీలు



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్

### అగ్రనాయకురాలు రూపి హతం

### తప్పించుకున్న మరి కొంత మంది మావోయిస్టులు

చర్ల, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిపిన కాల్పుల్లో మహిళామావోయిస్టు మృతి చెందారు. మరి కొంత మంది మావో యిస్టులు తప్పించుకున్నట్లు తెలిసింది. ఛత్తీస్ గఢ్ లోని మాచపల్లి

2వ పేజీలో...




# ప్రాణం ఉన్నంత వరకు పోరాటమే

### రేణుకా చౌదరి గర్జన

### ఐదు పంచాయతీల కోసం మళ్లీ ఉద్యమ శంఖారావం

### భద్రాచలం కోసం ప్రజల ఆవేదన ఉధృతం

### రాముడి చెంతకు చేరాలని ఐదు గ్రామాల వేచిచూపులు

భద్రాచలం, (ప్రభాతవార్త):

2వ పేజీలో...






# జూపల్లికి తుమ్మల ఆశీస్సులు



16వ పేజీలో...

### మర్యాదపూర్వక కలయికతో అనూహ్య మలుపు
### జిల్లా కాంగ్రెస్ రాజకీయాలను ఓ కుదుపు కుదిపిందా ?
### కాంగ్రెస్ మంత్రే కదా కలిస్తే తప్పేముందని కొందరు
### ఏదైనా "ఓరెండు విషపు చుక్కలా" అంటూ ఇంకొందరు !
### రమేష్‌పై రూ.5కోట్ల దొంతికుంట పనుల బాధ్యత
### నిధులు వృధా కాకుండా కన్నేయాలని సూచన
### వరద కాల్వ సర్వేకోసం నక్షా అన్వేషించాలి
### జిల్లా కలెక్టర్‌కి ఫోన్
### సిఎస్ఆర్ నిధులు ఇవ్వాలని ఆయిల్‌ఫెడ్ ఎండికి ఆదేశం
### మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తానని హామీ

అశ్వారావుపేట/ప్రభాతవార్త

పేట మున్సిపల్ వైస్ ఛైర్మెన్., సీనియర్ రాజకీయ నాయకులు., జూపల్లి రమేష్ సోమవారం రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని., ఆయన గుండుగులపల్లి నివాసంలో తన పాలకమండలితో పాటు















# ప్రాణం ఉన్నంత వరకు పోరాటమే

**రేణుకా చౌదరి గర్జన**

**ఐదు పంచాయతీల కోసం మళ్లీ ఉద్యమ శంఖారావం**

**భద్రాచలం కోసం ప్రజల ఆవేదన ఉద్ధృతం**

**రాముడి చెంతకు చేరాలని ఐదు గ్రామాల వేచిచూపులు**

**ఏపీ విలీనంతో నరకయాతన - ప్రజల గుండెచప్పుడు**

**కేంద్రం మెడలు వంచిస్తా - ఎంపీ సవాల్**

**భద్రాద్రి అస్థిత్వం కోసం సమిష్టి పోరాటం**

**పార్లమెంట్‌లో మళ్లీ మార్మోగనున్న ఐదు గ్రామాల సమస్య**

**గోదావరి కలుషితం.. అభివృద్ధి నిలిచిపోయింది**

**ఉద్యమానికి సిద్ధమైన భద్రాచలం - రాజకీయ వేడి పెరుగుతోంది**



**భద్రాచలం, ప్రభాతవార్త:**

నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ఐదు గ్రామ పంచాయతీల కోసం పోరాటం ఆగదు!" అంటూ రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి గట్టిగా హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సోమవారం న భద్రాద్రి పునరేకీకరణపై నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం రాజకీయ వేడి రాజేసింది.

రాష్ట్ర విభజన సమయంలో జరిగిన అన్యాయాలపై మండిపడ్డ ఆమె.. "భద్రాచలం ఆంధ్రప్రదేశ్‌లో కలిసిపోయేదే.. కానీ ప్రజల పోరాటంతో తెలంగాణలో మిగిలింది" అంటూ పాత గాయాలను గుర్తు చేశారు. ఐదు గ్రామాల సమస్యను పార్లమెంట్‌లో ప్రస్తావించడం "రాముడి వరం" అని చెప్పిన ఆమె.. అవసరమైతే కేంద్రాన్ని సైతం ఒత్తిడికి గురిచేస్తానని సవాల్ విసిరారు. స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు, స్థానిక వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ అగ్నికన్నాయిగూడెం, యటపాక, పిచుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార ని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భౌగోళికంగా ఏపీలో ఉన్నా.. మనసు మాత్రం భద్రాచలంతోనే ఉందని వారు స్పష్టం చేశారు.

**గోదావరి కలుషితం.. అభివృద్ధి ఆగిపోయింది**

భద్రాచలంలో చెత్త నిర్వహణ సమస్య తీవ్రరూపం దాల్చింది. గోదావరి ఒడ్డున పదేళ్లుగా చెత్త వేయడం వల్ల నది కాలుష్యం పెరుగుతుం దని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

**ఓట్లు మాత్రమే.. సమస్యలు పట్టించుకోరా?**

ఐదు గ్రామాల్లోకి ఎన్నికల సమయంలో కూడా నేతలు రావడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ ప్రభుత్వం కూడా ఈ ప్రాంతాలను నిరక్ష్యంగా చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉద్యమానికి శ్రీకారం**

బీఆర్ఎస్ నేతలు, ఉద్యోగ సంఘాలు.. ఈ సమస్యను రాష్ట్ర వ్యాప్తంగా తీసుకెళ్లాలని నిర్ణ యించాయి."ఇది కేవలం గ్రామాల సమస్య కాదు. భద్రాద్రి శ్రీరాముడి గౌరవానికి సంబం ధించిన విషయం"అంటూ నేతలు స్పష్టం చేశారు.

**కీలక మలుపు?**

ఏపీ సీఎం సానుకూలంగా స్పందిస్తే సమస్య పరిష్కారం సాధ్యమేనని నేతలు భావిస్తున్నారు. త్వరలోనే సమిష్టిగా కలిసి చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. మొత్తం మీద.. భద్రాచలం కేంద్రంగా మళ్లీ ఒక భారీ ఉద్యమానికి బాటలు పడుతున్నాయి.

ఐదు గ్రామాల సమస్య రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ఈ సమావేశంలో రాష్ట్ర టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీఎన్జీవో కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, భద్రాచలం టిఎన్జీవో అధ్యక్షులు డెక్క డెక్క నరసింహారావు, బాలకృష్ణ, భద్రాద్రి జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చల్లగుంళ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ బీఆర్ ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, ఆక్కోజు సునీల్, నక్క వెంకన్న, అవులూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

**తక్షణ చర్యలకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రజల నుండి అందిన వినతిపత్రాలు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్ తో కలసి స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన వాటిని నిర్ణీత గడువులో పూర్తిచేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసీల్దారులు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులతో మండలాల వారీగా అందిన సమస్యలను నేరుగా చర్చించి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని, అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి వినతిపత్రాన్ని సమగ్రంగా పరిశీలించి సమస్యల మూలాలను గుర్తించి దీర్ఘకాలిక పరిష్కారానికి



కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ ఫిర్యాదులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కారం వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. అనంతరం వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని, ప్రధాన కూడళ్లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కొత్త తాండ గ్రామపంచాయతీకి చెందిన గ్రామ ప్రజలు తమ గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో 4.5 కిలోమీటర్లు ప్రయాణించి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోందని తెలిపారు. గ్రామం మారుమూల ప్రాంతంలో ఉండడం వల్ల వాహన సౌకర్యం లేక వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామంలో రేషన్ డీలర్ షాపు ఏర్పాటు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవోకు ఎండార్స్ చేశారు... పాల్వంచ గాంధీనగర్‌కు చెందిన మంగళగిరి నాగమ్మ తనకు సర్వే నం. 817/36లో భూమి ఉన్నప్పటికీ భూభారతి ఆన్లైన్‌లో నిషేధిత భూమిగా చూపిస్తున్నారని, దాన్ని తొలగించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ధరణి ఆపరేటర్‌కు ఎండార్స్ చేశారు... భద్రాచలం రాజుపేటకు చెందిన శివకుమార్ పదో తరగతి ఉత్తీర్ణుడై 80 శాతం దివ్యాంగుడిగా ఉండి కుటుంబ పోషణ కష్టంగా మారిందని, దివ్యాంగుల కోటాలో మోటార్ బైక్ మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు... ఇల్లందు ఎల్బీఎస్ నగర్‌కు చెందిన తాటి లాలయ్య తాను దివ్యాంగుడిగా 2022లో 70!! అంగవైకల్యంతో సదరం సర్టిఫికేట్ పొందినప్పటికీ ఇప్పటివరకు వికలాంగుల పెన్షన్ మంజూరు కాలేదని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం డీఆర్‌డీఓకు ఎండార్స్ చేశారు... చర్ల మండలం ఆనంద కాలనీకి చెందిన ప్రజలు తమ గ్రామంలో కొంతమంది అర్హత లేని వ్యక్తులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఎస్టీ కుల ధ్రువీకరణ పొందుతున్నారని, దీనివల్ల నిజమైన గిరిజనులకు సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగ అవకాశాల్లో నష్టం జరుగుతోందని, ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి డీసెక్షన్ ఓఎస్‌డీకి ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి..

అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచారం ఉందన్న నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంపై నిఘా ఉంచి ఆ ప్రాంతంలో విశృత సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడటంతో భద్రతా బలగాలు నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో పార్థాపూర్ ఏరియా మహిళా కమాండర్ ఖిరూపిఖి అలియాస్ రంగబోయిన భాగ్య మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. రూపి అలియాస్ భాగ్య స్వగ్రామం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారంగా గుర్తించారు. ప్రభుత్వం ఆమెపై గతంలో రూ. 25 లక్షల రివార్డు ప్రకటించింది. ఎన్ కౌంటర్ లో మరణించిన రూపి 2025లో జరిగిన ఎన్కౌంటర్ లో మరణించిన మావోయిస్టు అగ్రనేత విజయ్ రెడ్డి భార్య. కాగా ఎన్ కౌంటర్ అనంతరం ఘటనా స్థలం నుంచి ఒక ఆటోమెటిక్ తుపాకీతోపాటు విప్లవ సాహిత్యాన్ని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయని కాంకేర్ జిల్లా ఎస్పీ నిఖిల్ రాఖేచా తెలిపారు. కాల్పుల అనంతరం మరికొంత మంది మావోయిస్టులు తప్పించుకున్నారని వారి కోసం అడవిలో గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేసారు. సిద్దిపేట జిల్లా దర్మారం గ్రామానికి చెందిన రంగబోయిన బాగ్య ఆలియాస్ రూపి మృతిచెందటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నారు. గత 25 సంవత్సరాల క్రితమే ఉద్యమ భాటపట్టినట్లు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**

రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ట్రీ" అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రారంభించారు. సోమవారం క్లాక్ టవర్ సెంటర్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. జీవితం విలువైనది అనే సందేశంతో రోడ్డు సేఫ్టీ వృక్షాన్ని ప్రతీకగా చూపిస్తూ, మనిషి జీవితాన్ని రక్షించుకోవడం ఎంత ముఖ్యమో వివరిస్తూ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవ హరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్ ధరించి నప్పుడు ప్రమాదం జరిగినా ఎలా రక్షణ లభిస్తుందో, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయో ప్రదర్శన ద్వారా ప్రజలకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, డి టి ఓ లావణ్య , వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, మోటారు ఇన్స్పెక్టర్లు కొండయ్య , మల్లికార్జున్, భాస్కర్ రెడ్డి , ఉషశ్రీ , సోనిప్రియ, చిరంజీవి, గోపీనాథ్, నరేందర్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రధాన వేదికగా నిలిచింది. కార్యక్రమానికి హాజరైన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తూ ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీపై తక్షణ స్పందన అవసరమని, ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూసంబంధిత వివాదాలు, పత్తా సమస్యలు, ఇళ్ల మంజూరు, పెన్షన్ సమస్యలు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ వంటి అంశాలపై ఎక్కువగా అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 65 అర్జీలను అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వానికి తెలియజేసే అవకాశమున్నందున, అధికారులు దీన్ని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకోవాలని చెప్పారు. ప్రతి అర్జీపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, బాధితులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటిస్తూ, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా పని చేయాలని సూచించారు. విభాగాల వారీగా వచ్చిన అర్జీల వివరాలను పరిశీలిస్తే, రెవెన్యూ శాఖకు అత్యధికంగా 46 దరఖాస్తులు అందాయి. పీడీ హౌసింగ్, సర్వే !! ల్యాండ్ విభాగాలకు తలా 4 చొప్పున, జిల్లా పంచాయతీకి 3, శిశు సంక్షేమ శాఖకు 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 2 దరఖాస్తులు వచ్చాయి.

## మంత్రి తుమ్మలను కలిసిన జారె, జూపల్లి

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేషలు సోమవారం కలిశారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ నూతన



కౌన్సిలర్‌లతో కలిసి దమ్మపేట మండలం గండుగులపల్లిలో మంత్రి నివాసంలో ఆయను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ అశ్వారావుపేట ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉండటంతో మన రాష్ట్రానికి ఇది ముఖద్వారం అని ఏపీ వైపు నుండి వచ్చే వారు తెలంగాణలోకి ప్రవేశించగానే అశ్వారావుపేట పట్టణం ఎంతో ఆహ్లాదకరంగా, అందంగా కనిపించేలా సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచేలా అశ్వారావుపేట ముందు ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు వార్డుల వారీగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ, మున్సిపల్ కమిషనర్‌లతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ పై ముచ్చర్ల లో గ్రామసభ

**ఇంటింటికి తాగు నీరు పై సమీక్ష వాటర్ ట్యాంకులను పరిశీలించిన సర్పంచ్**

**జాటోత్ జాయ్ లూసీ, ఏ ఈ బి. సతీష్**

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పం చాయతీ కార్యాలయంలో జల్ జీవన్ మిషన్ పై సోమవారం సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అధ్యక్షతన గ్రామ సభ ని ర్వహిం చారు. జల్ జీవన్ మిషన్ పై మిషన్ భగీరథ



అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండి సతీష్ కుమార్ అవగా హన కల్పించారు. ఇంటింటికి తాగునీటి సరఫరా పై సభలో సమీ క్షి ంచారు. వాటర్ ట్యాంక్ లు, వాటి పరిసరాలను అనంత రం పరిశీలించారు. ట్యాం కులకు నిచ్చెనలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సర్పంచ్ లూసి ఏఈఈ సతీష్ ను కోరారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి పి. అనురాధ, మిషన్ భగీరథ వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మిల్లెట్స్ తో తయారు చేసిన వంటకాలు పొన్నెకల్లులో ప్రదర్శన

**ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితమ్మ**

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పొన్నెకల్ రైతు వే దికలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భా గంగా మిల్లెట్స్ పై సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మిల్లెట్స్ తో తయారు చేసి న వంటకాలను ఈ సందర్భంగా ప్రదర్శిం చారు. పోషణ పక్వాడ పై తల్లులు అవగా హన కలిగి ఉండాలని సూపర్వైజర్ వి. లలితమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ వసంతరావు, ఏఎన్ఎం టీ. తులసి, ఎంపిహెచ్ డబ్ల్యు సుకన్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లీలా వినోద, వార్డు సభ్యులు, అంగన్వాడీలు, తల్లులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియా పీకే 2లో లారీ దగ్ధం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ2లో సోమవారం లారీ దగ్ధం మైంది. బొగ్గు లోడింగ్ కోసం వెళ్లిన టిప్పర్ లారీ నుండి మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు



చెలరేగాయి. ఈ ఘటనను గమనించిన కార్మికులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పుడికీ మంటలు వేగంగా వ్యాపించడంతో టిప్పర్ ముందు భాగం పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కాగా లారీలో సాంకేతికలోపం కారణంగా దగ్ధమై ఉండొచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## తహసీల్దార్ కార్యాలయానికి వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

కొణిజర్ల ఏప్రిల్ 13ప్రభాత వార్త :

తనికెళ్ళ గ్రామానికి చెందిన కవిడ రామారావు (వీరయ్య కుమారుడు) తన అన్న( శ్రీనివాసరావు) జ్ఞాపకార్థంగా కొణిజర్ల తహసీల్దార్ కార్యాలయానికి



వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్యూరిఫైయర్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది రామారావు చేసిన ఈ సేవను అభినందిస్తూ, ఆయన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి, గడల భాస్కర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై ప్రయాణిస్తే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**కారులో సీట్ బెల్టు కట్టుకోవాలి మద్యం సేవించి వాహనాలు నడపొద్దు**

**డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలకు కారణం**

**కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్**

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాల న ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగం గా కామేపల్లి లో సోమవారం రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. మోటార్ సైకిల్ వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యత, అతివేగం వల్ల జరిగే ప్రమా దాలు, డ్రంక్ అండ్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ ధరించడం, పాదాచార్యులు రోడ్డు దాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఎస్సై పి. శ్రీకాంత్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ వివరించి చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఓ బి. తారా దేవి, సర్పంచ్ అజ్మీర బుల్లి, పంచాయతీ కార్యదర్శి నరసింహ, పోలీస్ సిబ్బంది, వాహనదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్న కామేపల్లి పోలీసులు

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు కామేపల్లి ఎస్సై పి. శ్రీకాంత్ సోమవారం తెలిపారు. కామేప ల్లి మండల పరిధిలో బర్లగూడెం గ్రామ శివారులో వ్యవసాయ పొలాల్లో కొంత మంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతు న్నారని విశ్వసనీయ సమాచారం మేరకు కామేపల్లి పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న నలు గురిని అదుపులోకి తీసుకోగా మరో ము గ్గురు పారిపోయినట్లు తెలిపారు. పట్టుబ డిన నలుగురు వ్యక్తులు, పరారిలో వున్న ముగ్గురు డోర్నకల్ పట్టణానికి చెందిన వా రుగా గుర్తించినట్లు తెలిపారు. నిందుతుల నుండి 10,700/ రూపాయలు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరి గిందని తెలిపారు. ఇండ్ల శ్రీనివాస్, చంద్ర గాని వెంకటేశ్వర్లు, పట్ని రాజేష్ కుమార్, గోపగాని లక్షీ ్మనారాయణ లను అదుపు లోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. తాడేటి నాగరాజు, బొ ల్లి మురళి, జరుపుల సుమన్ పరారీ అయినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## మహిళపై దాడి చేసిన మాజీ కౌన్సిలర్ భర్త పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



వైరా టౌన్ ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ గండగ లపాడు గ్రామంలో పొన్నెకంటి కుసుమాంబ అనే మహిళ పై అదే గ్రామానికి చెందిన మాజీ కౌన్సిలర్ భర్త గ్రామ కాంగ్రెస్ నాయకులు కర్ణాటి హనుమంతరావు తో పాటు తమ్ముడు కర్ణాటి రవిమూకుముడిగా మహిళపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. దీంతో బాధితురాలు పొన్నెకంటి కుసుమాంబ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తమ కుటుంబం పై వ్యక్తిగత కక్షలు పెంచుకున్న వార్డు కౌన్సిలర్ భర్త హనుమంతరావు తమ్ముడు రవి కలిసి తన కుమారు డు సునీల్ ని అకారణంగా కొడుతుండగా తండ్రి సత్యనారాయణ తల్లి కుసుమాంబ భార్యాభర్తలం నా కుమారుడిని ఎందుకు కొడుతున్నారని నిలదీయడంతో అసభ్య పదజాలాలతో దూషించి చెప్పుతో కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. వెంటనే వైరాలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఎక్స్ రే తీసి చికిత్స చేసిన డాక్టర్ చేయి ఫ్యాక్చర్ అయిందని తెలిపారు. తమను అకారణంగా దుర్భాసలాడి గాయపరిచిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు కుసుమాంబ పోలీసులను వేడుకున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్

**- అగ్రనాయకురాలు రూపి హతం**

**- తప్పించుకున్న మరి కొంత మంది మావోయిస్టులు**

**చర్ల,ఏప్రిల్ 13,( ప్రభాతవార్త ):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిపిన కాల్పుల్లో మహిళా మావోయిస్టు మృతిచెందారు. మరి కొంత మంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలిసింది. ఛత్తీస్ గఢ్ లోని మాచపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచారం ఉందన్న నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంపై నిఘా ఉంచి ఆ ప్రాంతంలో విశృత సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడటంతో భద్రతా బలగాలు నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో పార్థాపూర్ ఏరియా మహిళా కమాండర్ ఖిరూపిఖి అలియాస్ రంగబోయిన భాగ్య మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. రూపి అలియాస్ భాగ్య స్వగ్రామం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారంగా గుర్తించారు. ప్రభుత్వం ఆమెపై గతంలో రూ.25 లక్షల రివార్డు ప్రకటించింది. ఎన్ కౌంటర్ లో మరణించిన రూపి 2025లో జరిగిన ఎన్కౌంటర్ లో మరణించిన మావోయిస్టు అగ్రనేత విజయ్ రెడ్డి భార్య. కాగా ఎన్ కౌంటర్ అనంతరం ఘటనా స్థలం నుంచి ఒక ఆటోమెటిక్ తుపాకీతోపాటు విప్లవ సాహిత్యాన్ని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయని కాంకేర్ జిల్లా ఎస్పీ నిఖిల్ రాఖేచా తెలిపారు.కాల్పుల అనంతరం మరికొంత మంది మావోయిస్టులు తప్పించుకున్నారని వారి కోసం అడవిలో గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేసారు.సిద్దిపేట జిల్లా దర్మారం గ్రామానికి చెందిన రంగబోయిన బాగ్య ఆలియాస్ రూపి మృతిచెందటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నారు. గత 25 సంవత్సరాల క్రితమే ఉద్యమ భాటపట్టినట్లు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు.




## ట్రాఫిక్ నియమాలపై అవగాహన ర్యాలీ

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:




ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆర్టీసీ భద్రాచలం డిపో ఆధ్వర్యంలోఎరైవ్ ఎలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య,పోలీస్ సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిరుపతి, ఆర్టీసీ డిపో మెకానికల్ ఇంజనీర్ శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల కు గురికాకుండా ఉండాలని, మద్యం మత్తులో మరియు అతివేగంగా వాహనాలు నడపకూడదని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపద్దని నినాదాలు చేశారు.భద్రాచలం డిపోలోని ఆర్టీసీ ఉద్యోగులందరూ బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ రాజు, భద్రాచలం డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విపత్తుల నుంచి రక్షణ చర్యలపై అవగాహన

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** రాబోవు కాలంలో అనుకోకుండా విపత్తులు కానీ భారీ వర్షాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ధైర్యంగ ఎదుర్కొని తనకు తాను రక్షి ంచుకోవడమే కాక ఇతర ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చూడడానికి జాతీయ విపత్తుల బృందం ప్రయోగ రూపంలో విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగిందని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ జాన్ మిల్టన్ అన్నారు. సోమవారం భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విపత్తు దళం ( ఎన్ డి ఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో రాబోవు కాలంలో విపత్తులు అయిన, భారీ వర్షాలు, అగ్నిమాపక ప్రమాదాలు మొదలైనవి వచ్చినప్పుడు విద్యార్థినీ విద్యార్థులు అధైర్య పడకుండా ప్రతిభ పాటవాలను మేధాశక్తిని ఉపయోగించి ఎదుర్కోవాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అర్థమయ్యే విధంగా జాతీయ విపత్తుల దళం సభ్యులు ప్రయోగ రూపంలో ప్రదర్శించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్ యూనిట్స్ ఆఫీసర్స్ డాక్టర్ కిరణ్ కుమార్, పి సుధాకర్ రావు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ అందజేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో వెలసియున్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు వ్రాసి బయటకు వస్తున్న విద్యార్థులకు నరసాపురం గ్రామంలో మజ్జిగ పుచ్చకాయ ముక్కలను అందించారు పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనప్పటినుండి చిన్న అరుణాచల క్షేత్రం ఆధ్వర్యంలో పరీక్షలు వ్రాసి బయటకు వస్తున్న విద్యార్థుల కోసం గత కొన్ని రోజులుగా విద్యార్థులకు మజ్జిగ ను చిన్న అరుణాచల క్షేత్రం ద్వారా అందిస్తుంది సోమవారం 10వ తరగతి పరీక్షలు చివరి రోజున విద్యార్థులు బయటకు వస్తున్న సమయంలో నరసాపురం పరీక్ష సెంటర్ వద్ద విద్యార్థులు సేద తీర్చేందుకు వీలుగా పుచ్చకాయ ముక్కలను అందించారు దీంతో పరీక్షలు వ్రాసి బయటికి వచ్చిన విద్యార్థులు చిన్న అరుణాచల క్షేత్రం చేస్తున్న వితరణకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**- గ్రామ సభలో ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించిన అధికారులు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** మండలంలోని దుమ్ముగూడెం లక్ష్మీ ్మనగరం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు మండలంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి గ్రామస్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం సీటు బెల్ట్ ప్రాధాన్యత డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు వాహనాలను నడిపేటప్పుడు నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ సెల్‌ఫోన్ డ్రైవింగ్ ట్రిపుల్ రైడింగ్ మైనర్ డ్రైవింగ్ రాంగ్ రూట్ సిగ్నల్ జంపింగ్ ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు సర్పంచ్ అధ్యక్షతన గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేశారు అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారుఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం లక్ష్మీ ్మనగరం గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల ఉద్యోగులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.





# సమకూరిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తాం

**- ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్**

భద్రాచలం ప్రభాతవార్త:

వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ వ్యక్తిగత సమస్యలు మరియు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి గిరిజన దర్బార్ లో దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన కుటుంబాలకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పొడు భూముల సమస్యలు, పోడు భూముల పట్టాల కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు మోటార్లు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించు కోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, వ్యవసాయంనకు నీటి వసతి కల్పించుకోవడానికి బోర్లు అనుమతి కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు మరియు మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వృద్ధాప్యపు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్ ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్యంతర శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించడం కొరకు, గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు తో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏడిఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ ్మనారాయణ, ఎల్ టి ఆర్ డీటి నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, గురుకులం ప్రిన్సిపాల్ పద్మావతి మరియు వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది జోగారావు, ఝాన్సీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి...

- డిఏలు ప్రకటించాలి

- అశ్వారావుపేట మండల అధ్యక్షుడు జి.లక్ష్మణ్

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:
పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని, రిటైర్మెంట్ బకాయిలు ఇవ్వాలని పి ఆర్ టి యు అశ్వారావుపేట మండల అధ్యక్షుడు జి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సోమవారం ఒకరోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఎస్ ను,టెట్ లను రద్దు చేయాలని, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. పి ఆర్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల నిరసన దీక్షను బస్టాండ్ సెంటర్ వద్ద జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు, రవి లకు పూలదండలు వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. సమస్యలను పరిష్కరించాలని పలు దాఫాలుగా ప్రభుత్వాన్ని ప్రాతినిధ్యం చేసిన సమస్యలు పరిష్కారం కానప్పుడు



రాష్ట్రంలోనే మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరసన దీక్షలలో కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, ఈ నిరసనతోనైన ప్రభుత్వంలో చలనం వచ్చి సమస్య పరిష్కరించారానికి కృషి చేస్తారని భావిస్తూ ,లేనియెడల భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాన్ని సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

## 300 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత..

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: లక్ష్మీదేవిపల్లి మండలంలోని



బంగారు చెలక గ్రామంలో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం అందినది. ఈ సమాచారము మేరకు సంబంధిత గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా, ఆ గ్రామంలోని



శ్రీ శ్రీనివాస మోడరన్ రైస్ మిల్ వద్ద సుమారు 607 ప్లాస్టిక్ బస్తాలలో 300 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించడమైనది. ఈ పీడీఎస్ బియ్యాన్ని చట్టపరమైన నిబంధనల ప్రకారం సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడమైనది. ఈ తనిఖీలలో డిఎస్పి ఓ ప్రేమ్ కుమార్ , డిప్యూటీ తహసీల్దార్ కొత్తగూడెం మహేష్ , డిప్యూటీ తహసీల్దార్ , భద్రాచలం గుండు రాజులూ , యూడి ఆర్ఐ ఎల్లందు సోయం రాంబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

– తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసిన రైతు సంఘం

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13: మండలంలో అత్యధిక విస్తీర్ణంలో యాసంగి సీజన్లో రైతాంగం పండించిన వరి, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మా మాట్లాడుతూ ఎక్కువ మంది రైతులు యాసంగి పంటలుగా వరి, మొక్కజొన్నను సాగు చేశారని, ఈ పంటలు ప్రస్తుతం కోత దశకు వచ్చాయని కానీ చేతికొచ్చిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు



కేంద్రాల లేకపోవడంతో దళారుల బారినపడి రైతులు మోసపోయే ప్రమాదం ఉందని అన్నారు. పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలను అమ్ముకునేందుకు మార్కెట్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, పంటలకు గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దళారుల బారిన పడకుండా రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసింహారావు, పారుపల్లి బాబురావు, లింగాల వీరభద్రం, నరేష్, లక్ష్మణ్, శ్రీను, స్వామి, బాలు, బిక్షమయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో కూలీల శాతాన్ని పెంచేందుకు కృషి

- ఉదయాన్నే క్షేత్రస్థాయిలో ఎంపీడీవో పనుల సందర్శన



జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:
మండలంలో ఉపాధి హామీ పనులు చేసేందుకు కూలీలు పెద్దగా ఆసక్తి కనబరచడం లేదు. ఇందుకు మండుతున్న ఎండలు ప్రధాన కారణం. దీంతోపాటు మండలంలో వేసవి సీజన్లో రైతులు సాగు చేసిన వరితోపాటు మొక్కజొన్న, మిర్చి తోటల్లో కూలీ పనులు ఉండటం మరో కారణమైంది. సీజన్ ముందు నుంచి ఉపాధి పనుల్లో కూలీల శాతాన్ని పెంచేందుకు అధికార యంత్రాంగం పలు చర్యలు చేపడుతుంది. ఆయా గ్రామాల పరిధిలో పనులు కల్పించడంతోపాటు, పనులు జరిగే ప్రదేశాల వద్ద సౌకర్యాలు కల్పించడం, పనిచేసేందుకు అవసరమైన పలుగు, పార వంటి పనిముట్లను అందించడం జరుగుతుంది. ఎంపీడీవో తాళ్లూరి రవి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పాటు, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రత్యేక సమావేశాలను కూడా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో నూతనంగా మేట్లను నియమించి వారికి ఒకరోజు శిక్షణను కూడా ఇచ్చారు. గ్రామాల్లో జాబ్ కార్డు ఉన్న కూలీలు అందరికీ ఉపాధి పనుల పట్ల అవగాహన కల్పిస్తూ పనులకు హాజరయ్యే విధంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఎంపీడీవో తాళ్లూరి రవి, ఏపీవో రామారావులు ఉదయం వేళలోనే గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో రోజుకో ప్రాంతంలో పని ప్రదేశాలను సందర్శిస్తూ జియో ట్యాగింగ్, కూలీల హాజరు నమోదు కోసం డిజిటల్ ఫోటోలను స్వయంగా అధికారులే చేపడుతూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి పనుల్లో పారదర్శకతతో పాటు, నిరుపేద కూలీలకు పని కల్పించి, హాజరు శాతాన్ని పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## పాల్వంచలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహణ

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 13,ప్రభాతవార్త:
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా పాల్వంచ డివిజన్ కార్యాలయంలో సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్డు రవాణా విభాగ సబ్ ఇన్స్పెక్టర్ హాజరయ్యారు. పాల్వంచ పట్టణ ఎస్ఐ, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మా గణేష్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, పాల్వంచ డివిజన్ మేనేజర్, సహాయ ఇంజినీర్ (ఏఈ), మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పీలు మరియు అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రోడ్డు ప్రయాణం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రాముఖ్యత గురించి వివరించారు. హెల్మెట్ వినియోగం, అతివేగం నివారణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# ప్రియదర్శినికి మణిహారం అటానమస్ హోదా..!!

- విద్యా రంగంలో మరో మైలురాయి

- మరింత ఉన్నత స్థాయికి అడుగులు

- చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు హర్షం

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 13, ప్రభాతవార్త :



ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదా లభించడం విద్యా రంగంలో ఒక కీలక పరిణామంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపక బృందం కృషి, విద్యార్థుల ప్రతిభ, నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు ఈ ఘనతకు కారణమయ్యాయని "ప్రభాతవార్త ప్రతినిధి"కి తెలిపారు.

### - సంస్థ కృషికి గుర్తింపు

అటానమస్ హోదా అనేది ఏ విద్యాసంస్థకైనా ఒక గొప్ప మణిహారమని అన్నారు. ఇది సంస్థలోని బోధన ప్రమాణాలు, పరిశోధన కార్యకలాపాలు, పరిపాలనా నైపుణ్యానికి ప్రతీకగా భావించబడుతుంది. ప్రియదర్శిని కళాశాల స్థాపన నుంచి నాణ్యమైన విద్య అందించడంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. అధ్యాపకులు నిరంతరం కొత్త బోధన పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించారు.

### - అధ్యాపక బృందం పాత్ర కీలకం..

ఈ విజయానికి కళాశాల అధ్యాపక బృందం కీలక పాత్ర పోషించిందని చైర్మన్ నవీన్ బాబు అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు ప్రాక్టికల్ జ్ఞానం అందించడంపై దృష్టి పెట్టడం, పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్ రూపొందించడం వంటి అంశాలు సంస్థ అభివృద్ధికి తోడ్పడ్డాయి. బోధనలో నూతన సాంకేతికతలను వినియోగించడం ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు మరింత మెరుగయ్యాయి.

### - విద్యార్థులకు విస్తృత అవకాశాలు

అటానమస్ హోదా లభించడం ద్వారా కళాశాల విద్యార్థులకు అనేక అవకాశాలు కలుగనున్నాయి. సిలబస్ రూపకల్పనలో స్వేచ్ఛ, పరిశ్రమలతో అనుసంధానం, నైపుణ్య ఆధారిత కోర్సుల ప్రవేశం వంటి మార్పులు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయి. అంతేకాకుండా, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.

### - నాణ్యత ప్రమాణాల పెంపు..

ఈ హోదా వల్ల కళాశాలలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెరుగుతాయి. పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం, అకాడమిక్ ప్రణాళికలు అన్నీ స్వతంత్రంగా అమలు చేసే అవకాశం లభిస్తుంది. దీంతో విద్యా ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నాయి.

### - భవిష్యత్ లక్ష్యాలు..

తను పడిన కష్టానికి ఫలితం దక్కిందని ఈ సందర్భంగా డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అన్నారు. అటానమస్ హోదాను సద్వినియోగం చేసుకుంటూ సంస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరిశోధనలకు ప్రాధాన్యత ఇచ్చి, కొత్త కోర్సులను ప్రవేశపెట్టి, విద్యార్థులను గ్లోబల్ స్థాయిలో పోటీపడేలా తయారు చేస్తామని పేర్కొన్నారు.

### - విద్యా రంగానికి ప్రేరణ

ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా రావడం ఖమ్మం జిల్లాలోని ఇతర విద్యాసంస్థలకు కూడా ప్రేరణగా నిలుస్తోంది. నాణ్యమైన విద్య, కృషి, సమగ్ర అభివృద్ధి ఉంటే ఏ సంస్థకైనా ఉన్నత స్థానం సాధ్యమని అన్నారు. ఈ స్థాయికి వచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంట్రాక్ట్ కార్మికుల పనివేళాలు మార్చాలి...

**- బీఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు**



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**
వేసవి నేపథ్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల పని వేళలు మార్పు చేయాలని కోరుతూ సోమవారం జీఎం సివిల్ వెంకటేశ్వర్లు, ఎస్ఈ సివిల్ రాజేంద్రప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు మాట్లాడారు. వేసవి నేపథ్యంలో ఓసి లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని అలాగే పారిశుధ్య కార్మికులు, రోడ్స్ క్లీనింగ్, పార్కులలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. మండుతున్న ఎండలు సమయంలో ప్రతి సంవత్సరం కూడా మానవతా దృక్పథంతో అన్ని ఏరియాలలో కూడా ఉదయం 6 గంటలకే పని ప్రారంభించి మధ్యాహ్నానికి ఎండలు ముదిరే సమయానికి పని ముగించేలా పనివేళలు మార్పు చేస్తారని, ఈ సంవత్సరం కూడా అలా సహకారాన్ని కొనసాగిస్తూ పనివేళలో మార్పు చేయాలని కోరినారు. అలాగే వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు, ప్రైవేటు వాహన డ్రైవర్లకు, కోల్ ట్రాన్స్పోర్ట్, ఓబి వర్కర్స్ కు మజ్జిగ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని వర్కర్లకు సంబంధించి పని ప్రదేశాలలో చలవ పందిల్లు ఏర్పాటు చేయాలని, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వడదెబ్బ నుండి కాపాడుకునేలా, సీజనల్ వ్యాధులు వల్ల అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కోరినారు. ఈ యొక్క కార్యక్రమంలో దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, కళ్యాణ్ చక్రవర్తి, అశ్విని, నాహిద్, అరుణ, జయ తదితరులు పాల్గొన్నారు.




# సెన్సస్ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అంకిత్**





**కొత్తగూడెం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**
సెన్సస్‌కు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో సెన్సస్-2027 ఏర్పాట్లపై డీసీఓ భారతి హోళీకేరి సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక చార్జ్‌లకు సంబంధించిన ప్రతిపాదనలు అన్ని జిల్లాలు సమర్పించాల్సి ఉండగా, కొన్ని జిల్లాలు మాత్రమే వివరాలు అందించాయని, మిగతా జిల్లాలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఇళ్ల గణనకు సంబంధించి జిల్లా, మండల స్థాయిలో భూభాగ గణాంకాల్లో ఉన్న వ్యత్యాసాలపై కూడా చర్చించారు. వివిధ వనరుల నుండి వచ్చిన డేటాలో ఒకే డేటాను ఖరారు చేసి, జిల్లా సెన్సస్ అధికారి ద్వారా ధృవీకరించి పంపించాలని సూచించారు. ఇతర మార్గాల ద్వారా పంపిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. ఎన్యూమరేటర్ల మాన్యువల్స్, సూపర్వైజర్ కిట్స్, మ్యాప్స్ వంటి సెన్సస్ సామగ్రి పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. చార్జ్ అధికారులకు నేరుగా పంపబడే ఈ సామగ్రిని స్వీకరించి, పరిమాణాన్ని ధృవీకరించాలని సూచించారు. అలాగే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామక ప్రక్రియను పూర్తి చేసి, వంద శాతం లక్ష్యంతో పాటు అదనపు రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సెన్సస్-2027 కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని డీసీఓ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐడీఓసీ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. జిల్లాలో సెన్సస్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఇప్పటికే విస్తృత స్థాయిలో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సెన్సస్‌కు సంబంధించిన ప్రతి దశను సమయపాలనతో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, సంబంధిత శాఖల మధ్య సమన్వయం కల్పిస్తూ పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామక ప్రక్రియను పూర్తి చేసి, వారికి సమగ్ర శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తుగా పర్యవేక్షణ చేపడుతున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. సెన్సస్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, డేటా ఖచ్చితత్వంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ సమావేశంలో సీపీఓ సంజీవరావు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

**- తక్షణ చర్యలకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రజల నుండి అందిన వినతిపత్రాలు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్ తో కలసి స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన వాటిని నిర్ణీత గడువులో పూర్తిచేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసీల్దారులు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులతో మండలాల వారీగా అందిన సమస్యలను నేరుగా చర్చించి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని, అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి వినతిపత్రాన్ని సమగ్రంగా పరిశీలించి సమస్యల మూలాలను గుర్తించి దీర్ఘకాలిక పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ ఫిర్యాదులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కారం వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. అనంతరం వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని, ప్రధాన కూడళ్లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కొత్త తాండ గ్రామపంచాయతీకి చెందిన గ్రామ ప్రజలు తమ గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో 4.5 కిలోమీటర్లు ప్రయాణించి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోందని తెలిపారు. గ్రామం మారుమూల ప్రాంతంలో ఉండడం వల్ల వాహన సౌకర్యం లేక వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామంలో రేషన్ డీలర్ షాపు ఏర్పాటు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవోకు ఎండార్స్ చేశారు... పాల్వంచ గాంధీనగర్‌కు చెందిన మంగళగిరి నాగమ్మ తనకు సర్వే నం. 817/36లో భూమి ఉన్నప్పటికీ భూభారతి ఆన్లైన్‌లో నిషేధిత భూమిగా చూపిస్తున్నారని, దాన్ని తొలగించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ధరణి ఆపరేటర్‌కు ఎండార్స్ చేశారు... భద్రాచలం రాజుపేటకు చెందిన శివకుమార్ పదో తరగతి ఉత్తీర్ణుడై 80 శాతం దివ్యాంగుడిగా ఉండి కుటుంబ పోషణ కష్టంగా మారిందని, దివ్యాంగుల కోటాలో మోటార్ బైక్ మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు... ఇల్లందు ఎల్బీఎస్ నగర్‌కు చెందిన తాటి లాలయ్య తాను దివ్యాంగుడిగా 2022లో 70 అంగవైకల్యంతో సదరం సర్టిఫికేట్ పొందినప్పటికీ ఇప్పటివరకు వికలాంగుల పెన్షన్ మంజూరు కాలేదని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం డీఆర్‌డీఓకు ఎండార్స్ చేశారు... చర్ల మండలం ఆనంద కాలనీకి చెందిన ప్రజలు తమ గ్రామంలో కొంతమంది అర్హత లేని వ్యక్తులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఎస్టీ కుల ధ్రువీకరణ పొందుతున్నారని, దీనివల్ల నిజమైన గిరిజనులకు సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగ అవకాశాల్లో నష్టం జరుగుతోందని, ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి డీసెక్షన్ ఓఎస్‌డీకి ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు...

**- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి**

**- ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**



స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఎం.సీ.బీ.టీ ఐటీఐ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అరైవ్‌అలైవ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్‌అలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఎం.సి.బి.టీ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరు రోజుల పాటు రోడ్డు ప్రమాదాలను నియంత్రిండానికి ఏర్పాటు చేసిన అరైవ్‌అలైవ్ కాంపెయిన్ 2026లో భాగంగా సోమవారం నాడు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. సుమారుగా 300 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. ఎస్పీతో పాటు కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ సుజాత, ఆర్టీఓ వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ నూకల సరిత, మెడికల్ ఆఫీసర్ రామ్ ప్రసాద్, మొహమ్మద్ అలీ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఎస్సైలు నాగరాజు, జీవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి విద్యార్థులకు వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను నియంత్రిచ్చవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షి ంచారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.



# ఎస్బిఐ సేవలను సద్వినియోగం చేసుకోండి

**- ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్**





**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 13 :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్ మండల ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పందిళ్ళపల్లి బ్రాంచ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో పొదుపు అనేది చాలా ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆర్థిక అవసరాలు నిమిత్తం బ్యాంకుల్లో పొదుపు చేయాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో పందిళ్ళపల్లికి ఎస్బిఐ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. మానవ జీవితంలో పొదుపు చేయడం అత్యంత ఆవశ్యకత కూడుకొని ఉన్నదన్నారు. ప్రజలు తమ ఆర్థిక అవసరాలకు బ్యాంకుల్లో నగదును పొదుపు చేయడం ఎంతో ఉపయోగకరమని ప్రజలందరూ తమ సంపాదనలో కొంత మొత్తం పొదుపు చేసి ఆర్థిక అవసరాలకు సరైన సమయంలో లబ్ధి పొందాలని సూచించారు. ఖాతాదారులు బ్యాంకుల్లో పొదుపు చేయడంతో పాటు అవసరానికి అనుగుణంగా రుణం తీసుకుని సకాలంలో ఆ రుణాలు చెల్లించినప్పుడు బ్యాంకులు సమర్థవంతంగా పని చేయుటకు అవకాశం ఉంటుందన్నారు. పందిళ్ళపల్లిలో ఎస్బిఐ బ్రాంచ్ ఏర్పాటు లింగం రాంబాబు ఎంతగానో కృషి చేశారని గ్రామం పట్ల ఆయనకున్న నిబద్ధతను కొనియాడారు. పందిళ్ళపల్లి గ్రామం తో పాటు బొప్పారం, గాంధీ నగర్, అనంతసాగర్, మత్తేపల్లి, రామకృష్ణాపురం తదితర గ్రామాల ప్రజలు నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ సేవలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని ఆకాంక్షి ంచారు. ప్రజల ఆర్థిక అవసరాల నిమిత్తం ఎస్బిఐ బ్యాంకు ఎన్నో వినూత్న పథకాలను ప్రజలకు అందుబాటులో ఉంచిందన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ నిషార్, చీఫ్ మేనేజర్లు ఫయాద్, రాంబ్రహ్మం, శ్రీలక్ష్మి ్ర , క్యాషియర్ హఫీజ్ భాష, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు, గాంధీనగర్ గ్రామ సర్పంచ్ ఒర్సు వీరభద్రం, బొప్పారం గ్రామ సర్పంచ్ ఎస్.కె రహమతుల్లా, కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, కంచం కోటేశ్వరరావు, గాదె రామారావు, వంగూరి రమేష్, ఇనుకుళ్ళ నాగ సూరారెడ్డి, దేవరపల్లి సుధాకర్ రెడ్డి, కిలారు వెంకటేశ్వర్ రెడ్డి, కొమ్మినేని నాగేశ్వరరావు, గుండా సత్యనారాయణ, సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు, బిఆర్ఎస్ నాయకులు మేకల ప్రసాద్ రావు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫలితాల్లో గిరిజన బిడ్డ కార్తీక్ ప్రతిభ



**బోనకల్, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బోనకల్ గిరిజన బిడ్డ బానోత్ కార్తీక్ ప్రతిభ చాటాడు. 1000 మార్కులకు గానూ 983 మార్కులు కార్తీక్ సాధించాడు. మండల కేంద్రానికి చెందిన బానోత్ మురళి, పార్వతీల కుమారుడైన కార్తీక్, ఖమ్మంలోని కృష్ణవేణి కాలేజిలో చదువుతూ ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచాడు. చిన్ననాటి చదువును రావినూతల వాణి విద్యాలయంలో పూర్తిచేశాడు. అనంతరం కార్తీక్ 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించాడు. తండ్రి బానోత్ మురళి కాంగ్రీట్ పనుల మేస్త్రీగా ఇద్దరు కుమారులకు మంచి విద్యను అందిస్తున్న తీరును గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. కార్తీక్ విజయం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గ్రామానికి , గిరిజన కాలనీకి గర్వకారణంగా నిలిచిన కార్తీక్ భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. అత్యధిక మార్పులు సాధించిన బానోత్ కార్తీక్ పలువురికి ఆదర్శంగా నిలిచాడు.

## యూరియా బుకింగ్ కొరకు మొబైల్ నెంబర్ అప్డేషన్...

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 13:**





యూరియా బుకింగ్ పై రైతులకు అవగాహన... మండల పరిధిలోని బొప్పారం పందిలపల్లి గ్రామాలకు చెందిన రైతులకు యూరియా బుకింగ్ మొబైల్ అప్డేట్ పైఅవగాహన సదస్సు నిర్వహించారు మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర పర్యటించడం ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా విజయచంద్ర మాట్లాడుతూ ముందస్తుగానే రైతన్నలు మొబైల్లో యూరియా బుకింగ్ కోసం అప్డేట్ చేసుకోవాలన్నారు మొక్కజొన్న ఆరబోసిన పంట ఖల్లాల్లో పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు.. పంట దిగుబడులు అడిగి తెలుసుకున్నారు.. మార్క్ ఫెడ్ కేంద్రాల ద్వారా పంటను కొనుగోలు చేస్తున్నామని , మద్దతు ధరకు పంటను విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా యూరియా బుకింగ్ కొరకు రైతులందరూ ఫోన్ నెంబర్ అప్డేట్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొప్పారం సర్పంచ్ షేక్ రహిమతుల్లా వ్యవసాయ అధికారిని సోములపల్లి మానస పందిలపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాల సాధనకై కృషి చేద్దాం: టీఎస్ యుటిఎఫ్

**బోనకల్, ప్రభాతవార్త:**

టీఎస్ యుటిఎఫ్ 13 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం నాడు బోనకల్ మండల కేంద్రం లో టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల సీనియర్ నాయకులు కే. వీరభద్ర స్వామి పతావిష్కరణ చేయడం జరిగింది. పూలే మహనీయుని చిత్రపటానికి బోనకల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుబి. గోపీచంద్ పూలమాల వేయడం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి ఆళ్లపాడు ప్రధానోపాధ్యాయులు బి. శ్రీలత పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది .జెండా ఆవిష్కరణ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీన ప్రాంతాలు, క్యాడర్లు,మేనేజ్మెంట్లు, కులాలు, మతాల వారిగా ఉన్న సంఘాల అంతరాలను అధిగమించి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులందరినీ సమైక్యపరిచి రాష్ట్రవ్యాప్తంగా ఒకే సంఘం ఉండాలనే దృఢ సంకల్పంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపన జరిగిందనీ ఉమ్మడి రాష్ట్రంలో 40 సంవత్సరాల కాలం పాటు తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా పాఠశాల విద్యారంగ పరిరక్షణ కొరకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు స్వతంత్రంగాను, ఐక్యంగాను రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం టీఎస్ యుటిఎఫ్ సంఘం అని వారు కొనియాడారు.అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నేటి వీటి, బలవంతపు రిటైర్మెంట్లు, పని గంటలు, పనిదినాలు పెంచుటకు వ్యతిరేకంగాను, రీగ్రూపింగ్ స్కేల్స్ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్, అప్రెంటిస్ విధానం రద్దు, 2002 డీఎస్సీ అన్ ట్రైన్ ద్వారా నియమకమైన స్పెషల్ విద్యా వాలంటీర్లకి పాత పెన్షన్ విధానం వర్తింపు, నోషనల్ ఇంక్రిమెంటు, మరియు 2009లో ఉపాధ్యాయులకు 32 వేల పదోన్నతులు ఇప్పించడంలోను ఉమ్మడి రాష్ట్రంలో యూటీఎఫ్ కృషి చేసిందని వారు కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం టీఎస్ యుటిఎఫ్ గా ఉద్యోగులకు 30 శాతం ఫిట్మెంట్తో పిఆర్సి సాధన,2024లో పదోన్నతులు సాధించుకోవడం జరిగిందని అదేవిధంగా ఈ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను క్లియర్ చేయాలని, పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని బహిర్గతపరిచి 50 శాతంతో ఫిట్మెంట్ జూలై 1, 2023 నుండి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులన్నింటినీ క్లియర్ చేయాలని, విద్యా కమిషన్ రిపోర్టులోని కొన్ని సిఫారసులు పాఠశాల పరిరక్షణకు మరియు ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా నూతన జాతీయ విద్యా విధానం 2020కి అనుకూలంగానూ ఉన్నందున ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తర్వాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, ఉపాధ్యాయ అర్హత పరీక్ష.( టెట్) సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, గురుకుల ,కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి...

**- ప్రతి ట్రాక్టర్కి స్టిక్కరింగ్ చేయించుకోవాలి...**

**- పరిమితమైన వేగంతో వాహనాలు నడపాలి**

**- అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో సీఐ**




**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 13:**

వాహన చోదకులు రోడ్డుపై డ్రైవింగ్ చేసేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్ తెలిపారు స్థానిక చింతకాని లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా"అరైవ్అలైవ్" రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు , వాహన చోదకులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ పరిమితులు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు అంతేకాకుండా ప్రతి ట్రాక్టర్కు ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తక్కువ ఖరీదు తో స్టిక్కరింగ్ వేయడం జరుగుతుందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ కిలరు మనోహర్ ఏఎస్ఐ సువర్ణ బాబు, పోలీస్ సిబ్బంది గుంటి శ్రీనివాసరావు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శిగా యంగల



**బోనకల్, ప్రభాతవార్త:** దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కార్యదర్శిగా యంగల ఆనందరావు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి 2వ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో 31 మంది కౌన్సిల్ సభ్యులుగా, 18 మంది కార్యవర్గ సభ్యులుగా, 11 మంది ఆఫీస్ బేరర్లుగా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆనందరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో దళిత హక్కుల పోరాట సమితి పక్షాన దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, దళితుల అభివృద్ధికై అనేక పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తమ ఎన్నిక పట్ల కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా సమతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక పట్ల సిపిఐ కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయలు, ఏనుగు గాంధీ, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, బత్తినేని నీరజ, జక్కుల రామారావు, సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పారుపల్లి నరసింహరావు, ఆకెన పవన్, మాతంగి శ్రీనివాసరావు తదితరులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

## గ్రానైట్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ వైద్య శిభిరం



**- ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు**

**ఖమ్మం అర్బన్,ఏప్రిల్ 13(ప్రభాతవార్త):**
ఖమ్మం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మేఘా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు నునావత్ కిషన్ మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం మా అసోసియేషన్ అధ్యర్యంలో ఏదో ఒక సేవా కార్యక్రమాలు నిరహ్వస్తూన్నామన్నారు. సంఘం సలహాదారులు అదాలత్ నరేంద్ర సలహా మేరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామ్మాన్నారు. అదేవిధంగా ఈ సారి నగరం లోని వాసన్ ఐ కేర్, సాయి కేర్స్ డెంటల్ వారి సహకారం తో కంటి, దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేపింఛమాన్నారు. ఈ వైద్య శిభిరం లో 500మంది సభ్యులు పాల్గొని విజవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రాలపాడు ఏడవ డివిజన్ కౌన్సిలర్ బుర్ర



మహేష్, స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్ అసోసియేషన్ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ, గోపాల్ రావు, కోశాధికారి పరమేశ్వర్ రెడ్డి సబ్యులు పాల్గొని హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మరో గౌరవ సలహాదారుడు వెంపటి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, సెక్రటరీ జానీ పాషా ట్రెజరర్ ఆకుల సైదులు ఉపాధ్యక్షుడు బై నజీర్ పాషా, కాత్రం గిరి, గోవింద భద్రం, ట్రెజర్ 2 ముది శెట్టి రామూర్తి జెయింట్ సెక్రటరీ నామాల నరసింహారావు ఈసీ మెంబెర్స్ అంజి, గ్రూప్ సభ్యులు ఉట్లు రఘు గదుర్గా రావు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినికి స్వయంప్రతిపత్తి హోదా

**- విద్యా నాణ్యతకు నూతన దిశ**

**- ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నవీన్‌బాబు**




**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**
ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల కు 2026-27 విద్యా సంవత్సరం నుండి స్వయంప్రతిపత్తి అటనమాస్ హోదా లభించుటంపట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు , అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నవీన్ బాబు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల మహిళా విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే లక్ష ్యంతో స్థాపించిన మా కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా రావడం గర్వకారణమని, ఈ హోదాతో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఆధునిక పాఠ్య ప్రణాళికలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణా కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. మహిళా సాధికారతకు ఇది మరో ముందడుగు అని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ.. స్వయంప్రతిపత్తి హోదా వల్ల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి అవకాశం లభించింది. నూతన సిలబస్ రూపకల్పన, పరిశోధన, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్మెంట్, హ్యాకథాన్‌లు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని, అధ్యాపకులు ఈ విజయానికి ప్రధాన ఆధారం, వారి నిబద్ధత, కృషి, విద్యార్థులపై చూపుతున్న శ్రద్ధ వల్లే ఈ హోదా సాధ్యమైందని, రాబోయే రోజుల్లో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లు, రీసెర్చ్ అవకాశాలు పెంచి, అధ్యాపకుల నైపుణ్యాలను మరింత పెంపొందించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థులు ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు.

## రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చిన టూ టౌన్ పోలీసులు

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**
అరైవ్ అలైవ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సరిత క్లినిక్ సెంటర్ రోడ్లపై ఏర్పడిన గుంతలను స్థానికులతో కలసి ఇన్స్పెక్టర్ బాలకృష్ణ , పోలీస్ సిబ్బంది పూడ్చారు. ప్రజా భద్రత ప్రాధాన్యత చర్యలలో భాగంగా రోడ్లపై ప్రమాదకరంగా మారిన పెద్ద గుంతలను పూడ్చి ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రమాదాల నివారణకు ఇది దోహదపడుతుందని ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులుకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.



## రోడ్డు భద్రత, సురక్షితమైన ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత : పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత, సురక్షి తమైన ప్రయాణం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షి తంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ˘అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో సోమవారం ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిరక్ష ్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి ˘అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షి తంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షి తంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, విద్యుత్ శాఖ (ఏఈ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## గీతాంజలి విద్యార్థులకు ఎక్సలెన్స్ అవార్డులు

**- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ టి.వి అప్పారావు**

**ఖమ్మం విద్యా విభాగం,ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**



ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు అకడమిక్ ఎక్సలెంట్ అవార్డులను సాధించారు. ఆల్ ఇండియా మైచాంప్స్ టాలెంట్ టెస్ట్ లో నిహాస్ సాయి ఆల్ ఇండియా 3వ ర్యాంకు సాధించాడు. సుచిరిండియా ఫౌండేషన్ వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సి.వి.రామన్ స్టేట్ లెవెల్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయి 2వ ర్యాంకును ఎం. నైనిష, వి.నిహాస్ సాయి, పి. నవదీప్ లు రాష్ట్రస్థాయి 4వ ర్యాంకును వై. కార్తికేయ రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు సాధించారు. అలాగే మెంటార్స్ ఐ.ఐ.టి అకాడమీ వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి మెడల్స్, ప్రశంసా పత్రాలు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాలలో అభినందన సభఏర్పాటు చేశారు. అలాగే పాఠశాల స్థాయిలో వివిధ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటోలుఅందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి.వి అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, టి. అరుణ్ లు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

## ఖమ్మం నగరం వన్ టౌన్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్డీవో ఆఫీస్‌లో డిఓకి వినతి పత్రం

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త:**
ఏప్రిల్ 13,సిపిఎం పార్టీ ఖమ్మం వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ కల్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ చెక్కులు రాక అమ్మాయి తల్లిదండ్రులు చాలా ఇబ్బంది పడుతున్నారని వారు అప్పులకు తెచ్చి పెళ్ళిలో చేయటం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అమ్మాయికి తులం బంగారం ఇస్తా అన్న హామీ ఇప్పుడు దాకా అమ్మలు కాలేదు. వెంటనే అమలు చేయాలా అర్హులైన వారందరికీ షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వాలని కోరినాము ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కమిటీ సభ్యులు షేక్ మేహ్రున్నిస బేగం ఖమ్మం నగర మహిళా సంఘం అధ్యక్షులు భాగం అజిత ఖమ్మం నగర కమిటీ సభ్యులు కూరపాటి శ్రీనివాస్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సిఐటియు పుట్టా రవి షేక్ సాహెబ్ హుస్సేన్ నర్సింగ్ కృష్ణారావు ధనాలకోట రవికుమార్ షేక్ యాకూబ్ పాషా షేక్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో పర్యటించిన రేణుకా చౌదరి

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:**
మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సోమవారం మణుగూరులో పర్యటించారు. ఈ సందర్భంగా రేణుక చౌదరి వర్గీయులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన లో రేణుకా చౌదరి ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ



శ్రేణులల్లో మరింత ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరులో శిక్షణా తరగతులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:**
మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామంలోని రైతు వేదిక నందు సోమవారం అశ్వాపురం , మణుగూరు , కరకగూడెం , పినపాక మండలాల మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అలాగే మండల స్థాయి సిబ్బంది టీఏలకు ఎన్ఎంఎంఎస్ యాప్ అండ్ యుక్తదార మీద శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్ డి ఏ ఏ పీ డీ రమణ హాజరై అవగాహన కల్పించి, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజు, సందీప్ పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

**పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 13:**
రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తొగ్గూడెం గ్రామంలో సర్పంచ్ పూణెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తూ ప్రయాణం చేయాలని కోరారు.ప్రయాణంలో చిన్న చిన్న అజాగ్రత్తలు వలన ప్రాణాలు సైతం పోగొట్టుకొని కుటుంబానికి తీరనిలోటు చేసిన వారు అవుతారని అన్నారు.



కార్యక్రమంలో ఉపసర్పంచ్ అచ్చా నవీన్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సతీష్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- మహిళల ఆదాయం పెరిగితేనే కుటుంబ సంక్షేమం సాధ్యం
- ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం ద్వారా పేదలకు భరోసా
- అంగన్వాడీ సేవలు నిబద్ధతతో నిర్వహించాలి
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధం
- గురుకుల విద్యతో పేదరికానికి చెక్..
- ప్రతి పిల్లవాడికి నాణ్యమైన భవిష్యత్
- 500 కుట్టుమిషన్లు, టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ





**ఖమ్మం ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**
పేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.సోమవారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో 500 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేయడంతో పాటు, టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మహిళల సాధికారత కుటుంబ సంక్షేమానికి అత్యంత అవసరమని అన్నారు. పేదరికం నుండి బయటకు తీసుకురావాలంటే మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయం సంపాదించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల నుంచి 23 వేల కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు.మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై ప్రభుత్వం 10 వేల కోట్ల వ్యయం చేస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఖమ్మం నగరంలో ఇప్పటికే 2500 ఇళ్లు మంజూరు చేయగా, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 22 వేల కోట్ల వ్యయంతో కార్యక్రమం అమలు జరుగుతోందని, వచ్చే ఏడాది మరో 3500 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు.పేద ప్రజలు కూడా నాణ్యమైన ఆహారం తీసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 14 వేల కోట్లతో సన్నబియ్యం పంపిణీ చేస్తోందని, గతంలో ఈ ప్రయోజనం మధ్యవర్తులకు మాత్రమే చేరేదని, ప్రస్తుతం నేరుగా ప్రజలకు అందిస్తున్నామని మంత్రి అన్నారు.రైతులు, యువత, కూలీలు ప్రతి వర్గం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందుతున్నారని మంత్రి తెలిపారు. ముఖ్యంగా మైనారిటీ పిల్లలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలన్నారు.గురుకుల పాఠశాలల్లో 3 వేల మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పించగా, ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం సంవత్సరానికి సుమారు 1.5 లక్షలు వెచ్చిస్తోందని చెప్పారు. మన పిల్లలు విద్యను అభ్యసిస్తేనే పేదరికం నుండి బయటపడగలమని, నాణ్యమైన విద్య పొందిన పిల్లలు భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు సాధించి కుటుంబానికి గౌరవం, ఆనందం తీసుకొస్తారని మంత్రి తెలిపారు.అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్ పంపిణి వద్ద ప్రత్యేకంగా మాట్లాడిన మంత్రి.. తాను గతంలో అంగన్వాడీ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో రెండు సార్లు వేతనాలను పెంచినట్లు గుర్తుచేశారు. అంగన్వాడీ టీచర్లు పేద ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం పొందారని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న అసౌకర్యాల పేరుతో ర్యాలీలు చేయకుండా నిబద్ధతతో పనిచేయాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.అంగన్వాడీ టీచర్లకు అందజేసిన సెల్‌ఫోన్లు ప్రజలకు సేవలందించేందుకు సమర్థంగా ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. సెల్‌ఫోన్ల ద్వారా అంగన్వాడీ సేవలపై పూర్తి స్థాయి పర్యవేక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు కొత్త భవనాలు మంజూరు చేసినట్లు, వాటిని అన్ని సౌకర్యాలతో త్వరగా పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.అనంతరం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వద్ద ఖమ్మం నగరపాలక సంస్థ చే కొనుగోలు చేసిన 3 రహదారి ఊడ్చే యంత్రాలను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపుడి మేడికుంట చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**- వైరా ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేత సుమంత్ విజ్ఞప్తి**

**- ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే సిఫారసు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:**



మండల పరిధిలోని గుండెపుడి గ్రామ పంచాయతీలో ఉన్న మేడికుంట చెరువును అభివృద్ధి చేయాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత దుద్దుకూరు సుమంత్ విజ్ఞప్తి చేశారు. గుండెపుడి చెరువును అభివృద్ధి చేస్తే ఆయకట్టు సస్యశ్యామలంతోపాటు రైతాంగానికి ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడడంతో పాటు, తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని సిఫారసు లేఖను ఇచ్చారు. ఈ మేరకు సోమవారం ఖమ్మం ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ ను దుద్దుకూరు సుమంత్ కలుసుకొని ఎమ్మెల్యే సిఫారసు లేఖను అందజేశారు. చీఫ్ ఇంజనీర్ కూడా తక్షణమే స్పందించడంతోపాటు క్రింది స్థాయి ఇంజనీర్లను గుండెపుడి చెరువు అభివృద్ధి కోసం వీలైనంత త్వరగా అంచనా నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా ఇరిగేషన్ శాఖ మండల ఇంజనీర్ మీనా తన సిబ్బందితో కలిసి మేడికొండ చెరువును సందర్శించి, చెరువు కట్టతో పాటు లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు తగు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువు కట్టతోపాటు లోతట్టులో జంగిల్ కటింగ్, చెరువు కట్ట విస్తరణ, లైటింగ్, బతుకమ్మ ఘాట్, చెరువు నుండి స్మశాన వాటికకు వెళ్లేందుకు దారి, సుందరీకరణ వంటి అభివృద్ధి పనులు చేపట్టేందుకు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ, కంచర్ల సూర్యప్రకాష్ రావు, కల్యాణపు నరేష్, గాదె కృష్ణయ్య, గాదె సురేష్, కాళ్లూరి ప్రవీణ్, వేల్పుల గోపాలకృష్ణ, గ్రామస్తులు ఉన్నారు.

# రేణుక చౌదరిని కలిసిన మైనార్టీలు...

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణ లో కలపాలని డిమాండ్ తో భద్రాచలం, మణుగూరు లో జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ సభలో పాల్గొన్న రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, మాజీ శాసనసభ్యులు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య లను మైనార్టీ నాయకులూ కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు మెహెమూద్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పలు విషయాలపై చర్చించారు.



# ఇల్లెందు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

**ఇల్లెందు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**





ఇల్లెందు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక సోమవారం స్థానిక మున్సిపల్ సమావేశం మందిరంలో నిర్వహించారు. 4 కో ఆప్షన్ సభ్యులకు గానూ 13 మంది దరఖాస్తు చేసుకున్నారు. కో ఆప్షన్ సభ్యులను చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండేల రాజు, పలువురు కౌన్సిలర్లు ప్రతిపాదించగా మిగతా కౌన్సిలర్లు చేతులెత్తి ఆమోదం తెలిపారు. దీంతో కో ఆప్షన్ సభ్యులుగా మడుగు సాంబమూర్తి, పర్రె స్వర్ణలత, సయ్యద్ ఆజామ్, షేక్ హసీనా లు ఎన్నికయ్యారు. అనంతరం కోఆప్షన్ సభ్యులచే మున్సిపల్ కమిషనర్ గణేష్ ప్రమాణస్వీకారం చేయించారు. నూతన కో ఆప్షన్ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులు పాలకవర్గంతో కలిసి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండేల రాజు, కమిషనర్ గణేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



**ఇల్లందు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని మనమందరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. ఇల్లందు బార్ అసోసియేషన్ ఆవరణలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని గుర్తు చేశారు. అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని కొనియాడారు. అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని 32 డిగ్రీ పట్టా పొందారని పేర్కొన్నారు. అలాగే 9 భాషలు పట్టు ఉండి మాట్లాడేవారని, ఎక్కువ చదువుపైనే ఆలోచన ఉండేదని, మనుషులందరూ చదువుకుంటేనే మనిషి యొక్క ఆలోచన అనేది మార్పు ఉంటుందని తెలిపారు. చదువుతోనే స్థాయి కూడా మారుతుందనే ఆలోచన ధోరణిలో ఉండేవారని, మనం కూడా ఆయన నుండి చదువుకునే స్ఫూర్తిని, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మన ఆలోచన విధానం, మన స్థాయిలలో మార్పు తెచ్చుకోవాలన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన కృషి చాలా ఉందని, అంబేద్కర్ ముఖ్యంగా అందరూ సమానమే ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాదనే అధికరణ రావడానికి కారణం ఆయనే అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ మహమ్మద్ ఖాసిం, కోశాధికారి సపావట్ బన్సిలాల్, సీనియర్ న్యాయవాదులు చెన్నకేశవరావు, బాలకృష్ణ, సువర్ణపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన గ్రామసభ

**- విజయలక్ష్మి నగర్‌లో సర్పంచ్ రమేష్ బాబు పిలుపు**

**ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**





విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రజలు రోడ్డుపై ప్రయాణించే సమయంలో కనీస జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడైనా ప్రమాదం జరిగినపుడు ముందుగా ఆరోగ్య శాఖ సిబ్బందిని సంప్రదించి, అనంతరం పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రజనీకాంత్, వార్డ్ సభ్యులు హరి సింగ్, రెంటాల సదా, గుగులోత్ మల్లికా, సౌజన్య, ధారావత్ వసంత, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**



జిల్లాలో పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. శాఖల మధ్య సమన్వయం కీలకమని, ప్రతి సోమవారం ఇంటర్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. వైరా ప్రాంతంలో గ్రావెల్ ఫిల్లింగ్‌కు అవసరమైన అనుమతుల విషయంలో గనుల శాఖ (తిదీ ఢ్రీ) పరిశీలించి వెంటనే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. అన్ని జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను ఈఆఫీస్ ద్వారానే త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కట్టుబడి పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పంటల కొనుగోలు కోసం వినియోగించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని, దీని కోసం అవసరమైన నిధులు మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. జిపిఎస్ ట్రాకింగ్ విజయవంతమైతే భవిష్యత్తులో ట్రక్ షీట్ కూడా ఆన్ లైన్ లో జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ లో మన ఖమ్మం జిల్లా ముందు వరుసలో ఉందని, ఇప్పటి వరకు 3040 మంది బాలికలకు మనం హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ వేశామని, దీనికి కృషి చేసిన వైద్య అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 3040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించామని, ఇది సురక్షితమైనది అని 100 శాతం బాలికలందరికి వ్యాక్సినేషన్ చేయాలని అన్నారు. ఎండాకాలంలో త్రాగునీటికి జిల్లాలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# మీ భద్రతే మా లక్ష్యం

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** మీ భద్రత మా లక్ష్యం మని, భద్రత ప్రమాణాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ ఆలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ముదిగొండ పోలీసుల ఆధ్వర్యంలో వల్లభి లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ హాజరై రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారునిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమన్నారు. "సురక్షిత ప్రయాణం – సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. "అరైవ్ అలైవ్" ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐ మురళి, ఎస్సై లు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (మంగళవారం) ఉదయం 9 00 గంటలకు ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ, ఉదయం 1030 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించు జయంతి సభ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## రిలే నిరాహార దీక్ష

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*

అక్రమ భూ బదలాయింపుల పై ఉన్నత స్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను తక్షణమే గుర్తించి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని అశ్వారావుపేట



నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు తంబళ్ళ రవి తాహసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షను చేపట్టారు. గత 30 సంవత్సరాలుగా అక్రమ భూ బదలాయింపులకు పాల్పడిన రెవెన్యూ సిబ్బందిని గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని, ఫోర్జరీ పాస్ పుస్తకాలపై ఉన్నత స్థాయి అధికారులచే విచారణ జరిపించాలని, 1/70 యాక్ట్ ని, ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ పద్ధతిలో భూహక్కులు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పసుమర్తి పుల్లారావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొలికపోగు ముసలయ్య, మాజీ జిల్లా సెక్రెటరీ ఉడతనేని విశ్వేశ్వరరావు, మాజీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడ ముత్యాలరావు, దొడ్డ సతీష్, పూచి ప్రసాద్, సొరకాయల సీతారాములు, కారం రత్నకుమారి, ఆళ్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత కార్యక్రమాన్ని పంచాయతీ, పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో పోలీస్ పర్యవేక్షణలో అన్ని గ్రామ పంచాయతీలలో రోడ్డుకు ఇరువైపులా చెట్లపొదలను తొలగించడం,




గుంతలను పూడ్చడం నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలని మండల ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత వారోత్సవాలను అరివ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో రోడ్డు భద్రత కార్యక్రమం దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు పసుమర్తి కుసుమ, దారా రాము, పానుగంటి లక్ష్మణ్, సాయి, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో 'అరైవ్ అలైవ' కార్యక్రమం

*దమ్మపేట, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త):*

దమ్మపేట అర్బన్ కాలనీలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు అధ్యక్షతన సోమవారం రోడ్డు భద్రతపై 'అరైవ్ అలైవ' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డుపై డ్రైన్ దాటి వచ్చిన షాపులు వారి వ్యాపార



హోర్డింగులు, బోర్డులు, షెడ్డులు, తదితర సామాగ్రి సంబంధించినవి తీసేసి రోడ్డు విశాలంగా ఉండడానికి సహకరించాలని అన్నారు. సర్పంచ్ పగడాల రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమం దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో 18వ తేదీ వరకు నిర్వహిస్తాం అని ఇంటిలో మగవారు బయటికి వెళ్ళి తిరిగి వచ్చే వరకు ఇంటి సభ్యులు ఆందోళన చెందుతున్నారు అని, ప్రజల అందరి భాగస్వామ్యంతో ప్రమాదాలు అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యదర్శి అనంత కుమార్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టతాము అని, రోడ్డు ప్రక్కల గల పిచ్చి చెట్లను తొలగించి, ఆరు రోజులు పాటు ఇతర శాఖల సమన్వయంతో దమ్మపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ఆక్రమణలు తొలగించే పనులు, తదితర పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, పూనెం పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

*దమ్మపేట, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):*

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పరిశీలించారు. దమ్మపేట మండలంలో జరగనున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ల శంకుస్థాపన కార్యక్రమాలను పురస్కరించుకుని మండల అధికారులతో కలిసి ఏర్పాట్లను ఎమ్మెల్యే జారె సమీక్షి ంచారు. ఈ నెల 15వ తారీఖు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క దమ్మపేట మండలం జగ్గారం, మల్లారం గ్రామాలలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో స్థల పరిశీలనతో పాటు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈరోజు దమ్మపేట ఉన్నత పాఠశాలలలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి టీ. మల్లేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ రాయల నాగేశ్వరావు ఉద్యమ పతాకావిష్కరణ చేశారు. జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ ముందు తరాల నాయకులు చూపిన బాటలో నడవాలనీ, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాల ఫలితాలని మనం ఇప్పుడు అనుభవిస్తున్నారు. ఈ సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించి పోరాటాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విప్పర్తి సత్యనారాయణ, పి. పాండు, మహిళా కో కన్వీనర్ జి. విజయలక్ష్మి , ఆకడమిక్ కమిటీ కన్వీనర్ రామ్ సాగర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి. భాస్కరాచారి, జగదీశ్వరి, అమల, జె. సురేష్, అత్తిలి శ్రీనివాసరావు, రవి, నరసింహారావు, కిష్టారావు, చందు లాల్, సొమ్ము, సత్యవాణి, సత్యవతి, యన్. మోహన్ రావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.






## అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం...

### హాజరైన పిఓ, సర్పంచ్ లు....

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అర్బన్ కాలనీలోని దమ్మపేట వన్అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ అధికారిని హేమసత్య, గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి



రాంబాబు హాజరై అంగన్వాడి కేంద్రానికి వచ్చే తల్లులు గర్భవతులు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న బలవర్ధకమైన పోషకాహారం గురించి వివరి ంచారు. అదేవిధంగా జంక్, ప్యాకేజ్ ఆహారం వల్ల కలిగే అనారోగ్య సమ స్యలు పోషకాహార లోపాలుగురించితల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్, ఇంటి వద్ద తయారు చేసే ఆరోగ్యకరమైన ఆహారం మధ్య ఉన్న తేడాలను పోషక విలువలను సరళంగా ప్రాజెక్టు అధికారిని హేమ సత్య, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబులు తల్లులకువివరించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న బలమైన పోషకాహారాలు గురించివారు వివరంగాపిల్లలు తల్లులకు అవగాహన కల్పించారు. తల్లులు చిరుధాన్యా లతో పలు రకాల వంటకాలను అంగనవాడి కేంద్రంలో ఉత్సాహంగా హాజరై తయారుచేశారు. కేంద్రంలోని పోషణ పక్వాడ్ పై పిల్లలు తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ఏఎన్ఎం జోగమ్మ, అంగనవాడి టీచర్లు చక్రపు సుమతి, గౌసియా, గోళ్ల సీతారావమ్మ, అలివేలు, బేగం, హేమ సుందరి, తదితర టీచర్లు, ఆశా వర్కర్లు, తల్లులు, హాజరయ్యారు.

## మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల

### నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):*

రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం అశ్వారా వుపేట మండలంలో పర్యటించారు. ఈక్రమంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని మాజీ మంత్రివర్యులు జలగం ప్రసాద్‌బాబు, భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణలతో కలిసి ఆశీర్వది ంచారు. మండల కేంద్రం అశ్వారావుపేటలో శీమకుర్తి కైలాష్ నాథ్ వనజ దంపతుల కుమారుడు సంజయ్!! కుసుమ ధనలక్ష్మి ్మ దంపతులను మంత్రి తుమ్మల ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మొద్దులమడ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు చిప్పల బాబురెడ్డి దేవి దంపతుల కుమారుడు పండురెడ్డి మేఘమాల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు, సుంకవల్లి వీరభద్రం, రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రోడ్డు భద్రతా వారోత్సవాలకు జనం స్పందన నిల్

*తల్లాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా తల్లాడ పోలీస్‌లు ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రజల నుండి ఆదరణ కరువవుతోంది. సాధారణంగా పోలీస్‌లు సభలు, సమావేశాలు న్నాయని సమాచారమిస్తే అనుకున్న సమయానికి అరగంట ముందే సభా కార్యక్రమానికి హాజరై పరిస్థితి మొన్నటి వరకు నెలకొనగా ఎందుకో



పోలీస్‌లు నిర్వహించే కార్యక్రమాలకు ప్రజల నుండి మద్దతు రావడం లేదు. రాజకీయంగానే కాక, అధికారిక కార్యక్రమాల్లో కూడా నాయకులు, సాధారణ పౌరులు కూడా పోలీస్‌లు సమాచారమందిస్తే హాజరయ్యే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరంగా భావించాలి. రాను రాను తల్లాడ మండలంలో పోలీస్‌లపై నమ్మకం సన్నగిల్లుతుందనడానికి మండలంలో ఇటీవల జరుగుతున్న కార్యక్రమాలపై అంచనా వేస్తే స్పష్టంగా తెలుస్తోంది. కొన్ని కార్యక్రమాలు కూడా పోలీస్‌లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేయాల్సి ఉన్నా తూతూ మంత్రంగానే చేసి, చేతులు దులుపుకుంటున్నారనే విమర్శ కూడా లేకపోలేదు. సోమవారం మండల వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాలకు కూడా స్పందన నామమాత్రంగా కనిపించగా తల్లాడ గ్రామపంచాయితీలో జనం లేక ఫొటోలు దిగి స్థానిక రైతు వేదికలో గ్రామపంచాయితీ వారునడ సభ్యుల మూడో దఫా శిక్షణా తరగతులు జరుగుతుండగా అక్కడికి వెళ్ళి వారితో ప్రతిజ్ఞ చేసే బాధ్యతను ఎంపిడిఓకు అప్పగించడం కూడా పోలీస్‌ల వ్యవహార శైలికు అద్దం పట్టినట్లుగా ఉందనే విమర్శలు వినవస్తున్నాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి. కరుణా కర్‌రెడ్డి, ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు, హెడ్ కానిస్టేబుల్ చెన్నారావు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నిబద్ధత గల మార్క్సిస్ట్ మన్నేపల్లి అప్పారావు

*తల్లాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

నిబద్ధత గల మార్క్సిస్ట్ మన్నేపల్లి అప్పారావు అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దొంతు రాంబాబు అన్నారు. ఆదివారం రాత్రి మన్నేపల్లి రామారావు అధ్యక్షతన నిర్వహించిన మూడవ సంవత్సర సంస్మరణ సభలో రాంబాబు మాట్లాడుతూ విశ్రమించని మార్క్సిస్ట్



మన్నేపల్లి అప్పారావు అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన వ్యక్తి అప్పారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, చల్లా నాగేశ్వరరావు, దేవబత్తిని రాజారావు, అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన బర్లగూడెం సర్పంచ్ కిషన్ నాయక్

*కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం పంచా యతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్ సోమ వారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐసిడిఎస్ సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిల్లెట్స్ తో తయారు చేసిన వంటకాల ప్రదర్శనను సర్పంచ్ కిషన్ నాయక్ పరిశీలించారు. పోషక విలువలు కలిగిన



ఆహారాన్ని తీసుకొని తల్లులు, పిల్లలు, గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీలు, వైద్య సిబ్బంది, తల్లులు, గర్భిణీలు, పిల్లలు, గ్రామస్తులు, మిషన్ భగీ రథ లైన్మెన్ భానోత్ రవి, పంచా యతీ సిబ్బంది పాల్గొ న్నారు.

## సిరిపురం కేజీ గ్రామంలో వెలిసిన విద్య ఆణిముత్యాలు

**ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు**

**అందరూ వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన వారే**

**విద్యార్థుల కు సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్**

*వైరా రూరల్ ఏప్రిల్ 13 (ప్రభాత వార్త )*

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన విద్యార్థులు ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనపరిచారు. గ్రామంలో ఉన్న ప్రజలు కుటుంబ సభ్యులు పెద్దలు అందరూ ఆనందించి అభినందనలు తెలియజేశారు. సిరిపురం గ్రామానికి చెందిన పూజల రవి



దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తూ ఉంటారు. వీరికి జన్మించిన నాగ వైష్ణవి చిన్నతనం నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివింది. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలు చూస్తున్న ఆ విద్యార్థిని ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో 465/470 మార్కులు సాధించింది. అదే గ్రామానికి చెందిన ఇంటర్ ద్వితీయ ఫలితాల్లో కూడా అద్భుతమైన మార్కులు సాధించిన విద్యార్థులు షేక్ నిఖత్ కు (971) మార్కులు కూరాకుల ఉమేష్ కు (970) మార్కులు సాధించారు. వీరందరికీ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని విద్యని నేర్పించాలి అంటూ గ్రామస్తులను కోరారు. అనంతరం గ్రామ పెద్దలు ఆ పేద కుటుంబ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జంగా పుష్పావతి , స్కూల్ చైర్మన్ ఇనపనూరి కృష్ణమ్మ, షేక్ లతీఫ్, గ్రామ పెద్దలు అయినాల కనకరత్నం పూజల రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మండలంలో ముగిసిన పదవ తరగతి పరీక్షలు

*ఏన్కూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :*

పదవ తరగతి పరీక్షలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మార్చి14వ నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ఏన్కూరు మండలంలోని తిమ్మా రావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప రీక్ష కేంద్రంలో..మూలపోచారం..తిమ్మారావుపేట..బురద రాఘవాపురం..తి మ్మారావుపేట సెంట్ మేరీస్ పాఠశాల నుండి మొత్తం 85 మంది విద్యార్థిని.. విద్యార్థులు హాజరయ్యారు. మండల కేంద్రమైన ఏన్కూరు జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో..జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాల..తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాల..జన్నారం పాఠశాల.. ఏన్కూరు కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం..గుడ్ న్యూస్..హైస్కూల్ నుండి 188 మంది గాను186 మంది విద్యార్థిని..విద్యార్థులు పరీక్షలకు హాజ రైనారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారు. సు దీర్ఘ కాలంగా జరిగిన పరీక్షలు రెండు పరీక్ష కేంద్రాలలో 273మంది విద్యార్థిని.. విద్యార్థులకు గాను 271 మంది పరీక్షలు రాశారు. బాలికల ఉన్నత పాఠశాల ఏన్కూరు నుండి ఒకరు..జన్నారం పాఠశాల నుండి ఒకరు పరీక్షలకు గైర్హాజ రైనారు. పరీక్షల నిర్వహణకు పరీక్షల కేంద్రంలో విద్యార్థులకు కావలసిన మౌలి క సదుపాయాలను అధికారులు పూర్తి స్థాయిలో కల్పించినట్లు ఆయా సెంట ర్ల చీఫ్ సూపరింటెండెంట్స్ జి.నాగరాజు..బి.లక్ష్మా తెలిపారు. పరీక్షలు మొదలై నప్పటి నుండి ఎటువంటి సంఘటన చోటు చేసుకోకుండా ముగించడంతో అ ధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది ఇలా ఉండగా..విద్యార్థి జీవితంలో తొ లి మెట్టుగా చెప్పుకునే..పదవ తరగతి పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థిని.. విద్యార్థుల ఆనందాలకు అవధులు లేకుండా పోయింది. పరీక్ష కేంద్రాల నుండి బయటకు వస్తూ ఆనందోత్స వాలతో కేరింతలు కొట్టారు. పదవ తరగతి పూర్తి చేసుకుని విద్యార్థిని..విద్యార్థులు ఎవరి ఇంటికి వారు వెళ్లుతున్న తరుణంలో ఒకరికొకరు అలింగనం చేసుకొని..వీడుకోలు చెప్పుకున్నారు.






## 15 న మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య

*కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో ఈనెల 15న ఉదయం 10 గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్



కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, సొసైటీ పర్సన్ ఇంచార్జ్ జి.మేరీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి స్తారని కామేపల్లి సొసైటీ కార్యదర్శి జి.నాగయ్య సోమ వారం తెలిపారు .సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు

**రావోజి తండాలో ప్రమాద రక్షణ కమిటీ ఏర్పాటు**

**గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి**

*కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు టు వీలర్ వాహనాలను ఇవ్వరాదని తెలుపుతూ రావోజి తండా గ్రామ పంచాయతీ నందు ప్రమాద రక్షణ కమిటీ ఏర్పాటు చేసినట్లు రావో జి తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ తెలిపారు. గ్రామపంచాయతీ



కార్యాలయం నందు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగ్రామపంచాయతీలో, రోడ్ యాక్సిడెంట్ సేఫ్టీ కమిటీని, సర్పంచ్ అధ్యక్షతన ఎన్నుకున్నట్లు తెలిపారు.. మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్ ఆదేశాల ప్రకారం, కారేపల్లి ఎస్సై బైరు గోపి తెలిపిన విధంగా 9 మంది సభ్యులచే కమిటీని ఎంపిక చేసినట్టు తెలిపారు ఈ కమిటీ ప్రధాన ఉద్దేశం వాహనాల్లో ప్రయాణించేవారు, సీటు బెల్టు, హెల్మెట్, తప్పనిసరిగా పాటించాలని. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు రాదని. మేజర్ అయిన తర్వాత లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు ఇవ్వాలన్నారు ఈ కమిటీ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని, తద్వారా యాక్సిడెంట్లు జరగకుండా, సహకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతాలు

*కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

సింగరేణి మండలంమాధరం 2 అంగన్వాడి కేంద్రం లో 99 రోజుల ప్రజాపాలన ప్రణాలిక లో భాగంగా సోమవారం పోషణ పక్వాడా కార్యక్రమం లోగర్భిణి స్త్రీ లకు ఈ మంత్రం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ గర్భిణీ స్త్రీలకు చీర



అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని సమకూరు స్తుంద న్నారు. నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకొని తమ ఆరోగ్యాలను రక్షి ంచుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడి టీచర్ అనంతమ్మ సూపర్వైజర్ దేవేంద్రమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

**- ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖమయం: డిఎం లక్ష్మినారాయణ**

**- ఆర్టీసీ ఆధ్వర్యంలో అరైవ్ ఎలైవ్ ప్రోగ్రాం...**

**- పాల్గొన్న ఎంవిఐ రాజశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్ జి.అశోక్..**



సత్తుపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని, భద్రతా నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా నడుచుకున్నట్లయితే ప్రమాదాలనునివారించవచ్చును అని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల. లక్షీ ్మనారాయణ అన్నారు. సోమవారం సత్తుపల్లి డిపోలో ఎరైవ్ ఎలైవ్ ప్రోగ్రాంను స్థానిక ఎంవిఐ రాజశేఖర్ , సబ్ ఇన్స్పెక్టర్ జి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సురక్షి త ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను మాత్రమే ఉపయోగించుకోవాలని ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షి తం సుఖమైన శుభప్రదం అని అన్నారు.ఆర్టీసీలోనే సుచిక్షి తులు అయిన డ్రైవర్లు ఉంటారు అని సురక్షి త ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను ఎంచుకోవాలి అని డిపో మేనేజర్ సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం సత్తుపల్లి ఆర్టీసీ ఆధ్వర్యంలో అరైవ్అలైవ్ క్యాంపెయిన్ లో భాగంగా ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలనునియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై బాధ్యతాభావం పెంపొందించడం లక్ష ్యంగా ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వాహన దారుల నిర్లక్ష ్యం వల్లనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని హెల్మెట్ ,సీటు బెల్ట్ ధరిస్తే ప్రమాదాలను కొంతమేర నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలను నడప రాదని ఈ సందర్భంగా డిఎం తెలిపారు. ముందుగా సత్తుపల్లి డిపో నుండి ప్ల కార్డులు చేతబూని, రోడ్డు భద్రత స్లొగన్స్ చేస్తూ రింగ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. అనంతరం డిపో గేటు వద్ద ఉద్యోగులతో కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి అశోక్, ఎంవీఐ రాజశేఖర్, ఏఎంవీఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్టీసీఅసిస్టెంట్ మేనేజర్ పి.ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ శిలువేరు సాహితి, ఏడీసీలు,




# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి వార్షిక పరీక్షలు

- పరీక్షలు ముగియడంతో ఇంటి దారి పట్టిన హాస్టల్ విద్యార్థులు
- చివరి రోజు కావడంతో ఒకరినొకరు పలకరించుకుంటూ భావోద్వేగాలకు లోనైనా విద్యార్థులు



**చంద్రుగొండ ప్రభాతవార్త:** పదో తరగతి వార్షిక పరీక్షలు (2026) ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. కఠినమైన నిఘా, పటిష్టమైన భద్రతా చర్యల నడుమ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అత్యధిక శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, కొద్దిమంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. విద్యార్థులు అన్ని పరీక్షలకు సమయపాలన పాటిస్తూ, గంట ముందే కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాశారు. చంద్రుగొండ, మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. చంద్రుగొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 134 మంది విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ పాఠశాల అయ్యన్నపాలెంలో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. చంద్రుగొండ మండలంలో 276 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెడికల్ క్యాంపు, మినరల్ వాటర్, ఏర్పాటు చేశారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శివరామకృష్ణ, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పరీక్షలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేశారు. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో రెండు మండల విద్యాశాఖ అధికారి సూరయ్య, హర్షం వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షలు ముగియడంతో కేజీబీవీ విద్యార్థినిలు, తమ లగేజీ తీసుకొని ఇంటి బాట పట్టారు. పాఠశాల చివరి రోజు కావడంతో విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుంటూ మళ్లీ ఎప్పుడు కలుసుకుంటామో ఏమో అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తమకు విద్యను బోధించిన టీచర్లకు, సిబ్బందికి, తోటి విద్యార్థులకు, సెండ్ ఆఫ్ చెబుతూ వారి తల్లిదండ్రులతో కలిసి తమ ఇంటి బాట పట్టారు.

# గుడిపాడు రోడ్‌లో డ్రైనేజీ అస్తవ్యస్తం....

**- పరిశీలించి శుభ్రం చేయించిన చైర్పర్సన్...**

సత్తుపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త :



సత్తుపల్లి మున్సిపాలిటీలోని గుడిపాడు రోడ్డు,ఒకటో వార్డు డ్రైనేజీ వ్యవస్థ గత కొన్ని రోజుల నుంచి అస్తవ్యస్తంగా ఉండటంతో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, ఆధ్వర్యంలో కమిషనర్ కే నరసింహ, కౌన్సిలర్ మట్ట ప్రసాద్ లు స్వయంగా సోమవారం పరిశీలించారు. ఈ వీధుల్లోని గత కొన్ని రోజుల నుంచి డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వల్ల చెత్తాచెదారంతో నిల్వ ఉండి ఆశుభ్రతగా ఉండటం వల్ల చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మున్సిపల్ సిబ్బందితో దగ్గరుండి శుభ్రం చేయించారు.మున్సిపాలిటీలోని అన్ని వీధులలో పారిశుధ్యనికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, డ్రైనేజీల్లో పూడికతీత పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేసి



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను చైర్ పర్సన్ ఆదేశించారు.

**- అంబేద్కర్ విగ్రహం వద్ద పారిశుద్ధి కార్యక్రమాలు...**

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సందర్భంగా 15వ వార్డులోని ఉన్న అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతాలను చైర్ పర్సన్ ఎండి రెహానా కమల్ పాషా ఆధ్వర్యంలో సోమవారం విగ్రహ పరిసరాలలో మున్సిపల్ సిబ్బందితోశుభ్రం చేయించారు. మహనీయుల జయంతి వేడుకలు అత్యంత వైభవంగా ఎలాంటి ఆటంకాలు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు పార్టీ నాయకులు కాంతారావు, రాజు, తదితరులు హాజరయ్యారు.

# నేషనల్ హైవే డ్రైనేజీలపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలి

**- డ్రైనేజీ ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చిన నేషనల్ హైవే సిబ్బంది**

**- మూడు రోజుల్లో ఆక్రమణలు తొలగించాలి లేనిపక్షంలో మేమే తొలగిస్తాం**



చంద్రుగొండ ప్రభాతవార్త:



విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించిన డ్రైనేజీలపై ఉన్న అక్రమణాలను వెంటనే తొలగించాలని ఆయా షాపుల యజమానులకు నేషనల్ హైవే అధికారులు నోటీసులు అందజేసినారు . సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో జాతీయ రహదారి (ఎన్.హెచ్ 30) కి ఇరువైపులా ఉన్న షాపుల యజమానులకు నేషనల్ హైవే అథారిటీ అధికారులు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్.హెచ్ 30 పై నిర్మించిన డ్రైనేజీలను కొంతమంది షాపుల యజమానులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. చట్ట ప్రకారం 2002 నేషనల్ హైవే సెక్షన్ 26(6) నిబంధనల ప్రకారం నేషనల్ హైవే ఆస్తి అతిక్రమనగా పరిగణించ బడుతుందన్నారు. కావున అధికారుల ఆదేశాల మేరకు ఈ నోటీసులు అందుకున్న మూడు రోజుల్లో అక్రమణాలను తొలగించాలని సూచించారు. లేని పక్షంలో చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ నిర్మాణాలను పూర్తిగా మేమే తొలగిస్తామని తెలిపారు. అక్రమ నిర్మాణాల వల్ల అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు ముఖ్యంగా డ్రైనేజీ ఆక్రమిండతతో పాదచారులు నడిచేందుకు వీలు లేకపోవడంతో, పాదచారులు నేషనల్ హైవేపై నడవడంతో భారీ వాహనాలు వారిని ఢీ కొట్టి ప్రమాదాలకు కారణమవుతున్నాయని. కావున రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరు సహకరించి డ్రైనేజీలపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని కోరారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి: కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 13,ప్రభాతవార్త :



పట్టణంలోని డివిజన్లలో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు సూచించారు. పాతపాల్వంచ 46వ డివిజన్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం రోడ్డులో కాలువల పూడికలను తొలగించే పనులను సోమవారం నిర్వహించారు.ఈ పనులను కార్పొరేటర్ కొత్వాల విమల దేవి పర్యవేక్షణలో జేసీబీ యంత్రంతో చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించడం ద్వారా నీటి నిల్వలు తగ్గి, దోమల పెరుగుదలను నియంత్రించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని చెప్పారు. పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పాల్వంచలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహణ

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా పాల్వంచ డివిజన్ కార్యాలయంలో సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్డు రవాణా విభాగ సబ్ ఇన్స్పెక్టర్ హాజరయ్యారు. పాల్వంచ పట్టణ ఎస్ఐ, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మా గణేష్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, పాల్వంచ డివిజన్ మేనేజర్, సహాయ ఇంజినీర్ (ఏఈ), మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పీలు మరియు అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రోడ్డు ప్రయాణం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రాముఖ్యత గురించి వివరించారు. హెల్మెట్ వినియోగం, అతివేగం నివారణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, సురక్షి త ప్రయాణం అందరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# ఆరోగ్యమే మహాభాగ్యం...

### ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాయల నాగేశ్వరరావు

*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :*

ఆరోగ్యమే మహాభాగ్యమని గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా నూతన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గుర్రాలపాడు అంగన్వాడి కేంద్రం నందు ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. ఈ వైద్య శిబిరాన్ని అసోసియేషన్ సభ్యులతో కలిసి రాయల నాగేశ్వరరావు, ఏడవ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదు యశోద హాస్పిటల్ వైద్య బృందం, వాసన్ ఐ కేర్ ఖమ్మం వైద్య బృందం పాల్గొని ఈ మెగా శిబిరానికి వివిధ కారణాలతో వచ్చిన పేషెంట్లకు ఉచితంగా హెల్త్ చెకప్‌లు చేయడం మంచి నిర్ణయమని అన్నారు. అందుకు సుమారు ఒక టెస్ట్ వచ్చి 2000 రూపాయలు నుండి 3000 రూపాయలకు అయ్యే ఖర్చు కూడా ఉచితంగా యూనియన్ వాళ్ళు చేయించడం గర్వ కారణం అని పేర్కొన్నారు. రావూరి జాన్ బాబు మేనేజర్ ఆధ్వర్యంలో హైదరాబాదు మలకపేట యశోద హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్స్ అఖిల్, నిలోఫర్, సాయి దుర్గ, డాక్టర్ ఉమాదేవి కార్డియాలజిస్ట్ టెక్నీషియన్, వారి సిబ్బంది, పితాని వెంకటేష్ మేనేజర్ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ ఖమ్మం వైద్య బృందం డాక్టర్ విద్య, రామకృష్ణ (ఏ ఆర్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదాలత్ నరేందర్, షేక్ పాషా, ఆకుల సైదులు, ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ మరియు పాలకవర్గ సభ్యులు గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ర, వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేందర్, యూనియన్ ప్రెసిడెంట్ నునావత్ కిషన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ పాషా, కత్రం గిరి, బి భద్రం, సెక్రటరీ షేక్ జానీ, ట్రెజరరి 2 ముదిశెట్టి రామ్మూర్తి, జాయింట్ సెక్రటరీ నామాల నరసింహారావు, ఈసీ మెంబర్ గట్ల అంజి, దుర్గారావు దిలీప్, వీరబాబు, రఘు, గోపి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..

### కూసుమంచి సీఐ, ఎస్సై సంజీవ్, నాగరాజు

*కూసుమంచి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు కూసుమంచి మండలంలో "అరైవ్...అలైవ్" కార్యక్రమాన్ని కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కూసుమంచి, జీల్లచెరువు, అగ్రహారం గ్రామాలలో నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, రోడ్డు భద్రత నిబంధనలు పాటించేందుకు గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, గ్రామ పెద్దలతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. రోడ్ సేఫ్టీ ముఖ్యమైన పాయింట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. హెల్మెట్ / సీట్‌బెల్ట్ తప్పనిసరి, బైక్‌పై ప్రయాణిస్తే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. కారులో సీట్‌బెల్ట్ కట్టుకోవాలి. మద్యం సేవించి వాహనం నడపవద్దు. డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలకు ప్రధాన కారణం. వేగ పరిమితి పాటించాలి, అధిక వేగం ప్రమాదాలకు దారి తీస్తుంది. స్పీడ్ లిమిట్ బోర్డులను గమనించాలి. ట్రాఫిక్ నియమాలు పాటించాలి. ట్రాఫిక్ సిగ్నల్స్, సైన్ బోర్డులు తప్పక పాటించాలి. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయకూడదు. మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు. డ్రైవింగ్ సమయంలో ఫోన్ వాడటం ప్రమాదకరం. ఓవర్‌లోడింగ్ నివారించాలి. వాహనంలో అనుమతించిన వ్యక్తుల కంటే ఎక్కువ మందిని తీసుకెళ్లకూడదు. పాదచారుల జాగ్రత్తలు, జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్ దాటాలి. రోడ్ దాటే ముందు రెండు వైపులా చూడాలి. వాహనం సరిగా మెయింటెన్ చేయాలి. బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగ్గా పనిచేస్తున్నాయో చూడాలి, రాత్రి సమయంలో జాగ్రత్తలు, హెడ్‌లైట్లు సరిగ్గా వాడాలి. రిఫ్లెక్టివ్ సిగ్నల్స్ గమనించాలి. ఎమర్జెన్సీ నంబర్స్ తెలుసుకోవాలి, ప్రమాదం జరిగితే వెంటనే 100/112 కి కాల్ చేయాలి. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటర్ లో 988 మార్కులు సాధించిన ఎనిమిదో

# వార్డు విద్యార్థి కరిష్మాకు ఘన సన్మానం

*వైరా టౌన్ ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు.షేక్ మొగలాలి సైదాబీ దంపతుల కుమార్తె షేక్ కరిష్మా , వైరా తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించిన కరిష్మా ఇంటర్లో 1000 మార్కుల గాను 988 మార్కులు సాధించారు.ఉత్తమ మార్కులు సాధించిన ఆమెను 8వ వార్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 8 వ వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య కరిష్మాను శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచి.పదో తరగతి తో పాటు.ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరాల్లో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితం సాధించిన ఆమె ఎనిమిదో వార్డుకే కాకుండా వైరా కే మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిందని ఆమెను అభినందించారు. ఉన్నత ప్రామాణాలతో తల్లిదండ్రులు కూడా మంచి ప్రోత్సాహాలు అందించారని ఈ సందర్భంగా తల్లిదండ్రులను కూడా అభినందిస్తూ సన్మానించారు. మునుముందు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆయన ఆకాంక్షి ంచారు. అనంతరం కరిష్మా మాట్లాడుతూ తనకు తల్లిదండ్రుల ప్రోత్సాహం తొలినాటి ఉందని. వారి సూచనలు సలహాలు పాటిస్తూ. మంచి మార్కుల సాధనకు దోహదపడిం దాన్నారు.గ్రూప్స్ లో ఉద్యోగం సాధించడమే లక్ష ్యంగా ఉన్నానని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా బోడెపూడి కాలనీలోని ప్రజలు కరిష్మాకు తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుతూ స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు, నందిగామ మనోహర్ వరపర్ల సంసోన్, షేక్ కుదాన్, గ్రామ దీపిక పూర్ణ కంటి జయశ్రీ, షేక్ యూసఫ్, నాగూర్ బి, ఘంటసాల లక్షి ్మ, కుమారి, కోట లక్షి ్మ సైదాబీ హుస్సేన్ బి, పూజ నందిగామ కిరణ్ కుమార్ దయామని నాగలక్షి ్మ కళ్యాణి పాల్గొన్నారు.



# పట్టుదలతో చదివి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన..

### తాత తేజశ్రీ"..పలువురు అభినందనలు వెల్లువ...

*కొణిజర్ల ఏప్రిల్ 13ప్రభాత వార్త :*

పట్టుదలతో చదవాలే కానీ ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సులభమేనని నిరూపించింది.ఇంటర్ విద్యార్థిని తేజశ్రీ..ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో.. కొణిజర్ల మండల పరిధిలో చిన్నమునగాల గ్రామానికి చెందిన తాత తేజశ్రీ..రాష్ట్ర స్థాయిలో సత్తా చాటింది..ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 468మార్కులు సాధించి.. రాష్ట్ర స్థాయిలో సత్తా చాటడంతో,న్యూ విజన్ కళాశాల యాజమాన్యం,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపిపారు.గ్రామీణ ప్రాంత నుండి ఉన్నత చదువులే లక్ష ్యంగా పట్టుదలతో చదివి మంచి ప్రతిభ కనపరచడం గ్రామానికి చాలా గర్వకారణమని.. ఇలానే మున్ముందు కూడా ఉన్నంతంగా చదివి, ఉన్నత శిఖరాలకు చేరుకొని.. గ్రామానికి, మండలానికి గొప్ప పేరు ప్రక్యాతులు తీసుకురావాలని ఆకాంక్షి ంచి, ఆశీర్వదించినారు.ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు తాత నరసింహారావు, అనసూష లు మాట్లాడుతూ మా కూతురుకి మంచి మార్కులు రావడం చాలా సంతోషంగా ఉందని.. అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.






# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి భాధ్యత

*నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని నేలకొండపల్లి ఏఎస్సై లతీఫ్ షరీఫ్ వెల్లడించారు.సోమవారం ఆజయ్ తండా గ్రామం నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏఎస్సై లతీఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని చెప్పారు. ప్రమాదాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రయాణం చేసేటప్పుడు ఇంటి వద్ద ఉన్న కుటుంబం ను మనం గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ, ఉప సర్పంచ్ పూల్సింగ్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, తేజావత్ నరేష్, సుశీల, లక్ష ్మణరావు, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి..

### తహసీల్దార్ కు వినతి చేసిన గుండా ఉపేందర్ రెడ్డి

*కూసుమంచి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి తహసీల్దార్



డీ సైదులును సోమవారం కలిసి విన్నవించారు. సోమవారం ఆయన తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలియజేస్తూ, సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కూసుమంచి మండల ప్రజలు, ముఖ్యంగా రైతులు చాలా మంచి వారు, అమాయకులు అని వారు వివిధ పనులు నిమిత్తం కార్యాలయం వద్దకు వచ్చినప్పుడు హెల్ప్ డెస్క్ ద్వారా వారి సమస్యలు కనుగొని సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ చూపాలని ఎమ్మార్వోని కోరడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలో ఇంతవరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కావున సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, బోనస్ చెల్లించాలి అని విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిట్టల వేణు, గుండా విజయ్ పాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జూపల్లికి తుమ్మల ఆశీస్సులు

**మర్యాదపూర్వక కలయికతో అనూహ్య మలుపు**

**జిల్లా కాంగ్రెస్ రాజకీయాలను ఓ కుదుపు కుదిపిందా ?**

**కాంగ్రెస్ మంత్రే కదా కలిస్తే తప్పేముందని కొందరు**

**ఏదైనా "ఓరెండు విషపు చుక్కలా" అంటూ ఇంకొందరు !**

**రమేష్‌పై రూ.5కోట్ల దొంతికుంట పనుల బాధ్యత**

**నిధులు వృథా కాకుండా కన్నేయాలని సూచన**

**వరద కాల్వ సర్వేకోసం నక్షా అన్వేషించాలి**

**జిల్లా కలెక్టర్‌కి ఫోన్**

**సిఎస్ఆర్ నిధులు ఇవ్వాలని ఆయిల్‌ఫెడ్ ఎండికి ఆదేశం**

**మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తానని హామీ**



**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

పేట మున్సిపల్ వైస్ ఛైర్మెన్.,సీనియర్ రాజకీయ నాయకులు.,జూపల్లి రమేష్ సోమవారం రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని.,ఆయన గుండుగులపల్లి నివాసంలో తన పాలకమండలితో పాటు కలిశారు. కేవలం ఇది మర్యాదపూర్వక భేటీనే అయినప్పటికీ.,ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ అరుదైన కలయిక ఆసక్తికర చర్చకు దారి తీసింది. కొందరైతే చాలా తీవ్రస్థాయిలో అనవసర ఆలోచన చేస్తూ ఇదేదో కాంగ్రెస్‌లో సంస్థాగత ప్రకంపన మొదలైనంత స్థాయిలో లేనిపోని ప్రచారాన్ని మొదలెట్టారు. నిజానికి అలాటిదేమీ కాదుగానీ.., జూపల్లి రమేష్ మంత్రి తుమ్మలని కలవడమనేది కేవలం మర్యాదపూర్వకమే అయినప్పటికీ., రాజకీయ పూర్వాపరాల నేపథ్యాన్ని సింహావలోకనం చేసుకున్నట్లయితే., నేటి ఈ సంఘటనకు పూర్వపు పరిణామాలు.,అసంకల్పిత ప్రాధాన్య తని పోగేసిపెట్టాయి. రాజకీయాల్లో ఉత్సాహంగా ఉండే నేటి యువతకూ విషయం తెలియాలంటే.,2004 సాధారణ ఎన్నికల ఘట్టం నుంచీ మొదలెట్టాలి. ఈ ఎలక్షన్లో సత్తుపల్లి నుంచి కాంగ్రెస్ తరపున నిలబడ్డ జలగం వెంకటరావు పక్షాన జూపల్లి రమేష్ పనిచేయడం., ఆయన గెలుపొందడం., తదనంతర అనేక పర్యవసానాల్లో తుమ్మల నాగేశ్వరరావుతో అనుబంధం దూరమవడం.. ఇదంతా కాలం రాసిన చరిత్ర. ముప్పయ్యేళ్ళు గిర్రున తిరిగాయి. తదనంతర కాలగమనంలో జూపల్లి రమేష్..రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరునిగా పేరుప బడ్డారు. చిక్కల్లా ఏమిటంటే.,ఫలానా మనిషి పొంగులేటి మనిషనే ముద్ర పడగానే.,ఓహో అయితే ఈయన "తుమ్మల నాగేశ్వరరావుకు వ్యతిరేకం కామోసు" అనుకుంటూ అక్కడేవో వర్గాలు లేకున్నా ఉన్నట్లుగా ఊహిస్తూ నాయకు లను వర్గీకరించే సాంప్రదాయం నిండిన ప్రస్తుత ఈ తుచ్ఛ రాజకీయ వ్యవస్థలో "జూపల్లి" అనేవ్యక్తి "తుమ్మలను" కలవగానే భూమ్యా కాశాలు ఒకటై ప్రళయం సంభవించినంతగా ఈరోజు రాజకీయ వర్గాల్లో చర్చోపచర్చలు విసుగూ విరామం లేకుండా సాగుతున్నాయి. తుమ్మలతో జూపల్లి కలిశారంటే దీనికేదో రాజకీయ ప్రాధాన్యత లేకుండా ఎందుకుంటుం దనే ప్రచారంతో దీంతో సంబంధంలేని వాళ్లకీ చాలామందికి కంటిమీద కునుకు లేకుండా ఉన్నది. ఆయనా కాంగ్రెస్ మంత్రే. కాకున్నా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఏపార్టీ మంత్రినయినా కలిసి విజ్ఞప్తులు చేయడం తప్పుకాదు కదా. పైగా తుమ్మల ఈ ప్రాంతంలో అందరికీ కావలసిన వారు. పార్టీలు మతాలు రాజకీయాలకతీతంగా ఆయన అందించిన ప్రజాసేవని ఎవ్వరూ మరచిపోలేరు. కేవలం ఈ ఉద్దేశ్యంతో మాత్రమే జూపల్లి రమేష్., తుమ్మలను పెద్దాయనగా భావించి తన పాలనాగణంతో సహా బేటీ అయ్యారు. ఇందులో "ఆ రెండు విషపు చుక్కల" దుష్ఫలితమేమైనా ఉందేమేననుకుంటే అంతకన్నా పొరబాటు ఇంకోటుండదనే వ్యాఖ్యాలూ లేకపోలేదు.

**దొంతికుంట పనుల నాణ్యతలో రాజీపడొద్దు : తుమ్మల**

మొద్దులమడ లో ఓ వివాహానికి వెళుతూ మంత్రి తుమ్మల పట్టణంలోని దొంతికుంట చెర్వుని ఆగిమరీ చూశారు. చెప్పడం మరిచాం.., జూపల్లి రమేష్‌ని వెంటబెట్టుకుని మరీ ఆయన ఈ పనుల పనితీరుని పరిశీలించారండోయ్. స్వయంగా తన కారులోనే ఎక్కించుకుని మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై ఆరా తీయడం ఆసక్తికరం. దొంతికుంట చెర్వు ఆధునీకరణ అంశంలో చిత్తశుద్ధితో నిలబడి నిధుల సక్రమ వినియోగానికి బాధ్యత తీసుకోవాలని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా జూపల్లి రమేష్‌కి సూచించారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుంటా కాపుకాయాలన్నారు.

ఎందుకంటే ఇపుడిపుడే మున్సిపాలిటీగా ఎదిగి.,భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది.,పట్టణ పౌరుల సేద తీర్చేందుకు అందుబాటులో ఉన్న వనరు ఇదొక్కటే కాబట్టి సద్వినియోగపరచుకోవాలని ఆయన కాంక్షించారు. అంతే కాకుండా చెర్వులోకి వచ్చే వరద నీటి కాల్వ నక్షా తదితర వివరాలన్నీ అధికారికంగా మున్సిపాలిటీకి అందించాలని ఆయన జిల్లా కలెక్టర్‌కి సూచించారు. రమేష్ విజ్ఞప్తి మేరకు.., ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న రూ.33లక్షల సిఎస్ఆర్ నిధులను కూడా త్వరలో విడుదల చేయాలని తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ఎండి యాస్మిన్‌బాషా కి ఫోన్‌ద్వారా ఆదేశించగా.,త్వరలో ఈ మంజూరు ఇస్తానని ఆమె తెలిపారు. ఇవే కాకుండా తాను మున్సిపల్ అభివృద్ధికోసం శాయశక్తులా శ్రమిస్తా నని తుమ్మల భరోసా ఇవ్వడం విశేషం.



## స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఎం.సి.బీ.టీ ఐటీఐ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అరైవ్‌అలైవ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్ అలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఎం.సి.బి.టీ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరు రోజుల పాటు రోడ్డు ప్రమాదాలను నియంత్రిండానికి ఏర్పాటు చేసిన అరైవ్‌అలైవ్ కాంపెయిన్2026లో భాగంగా సోమవారం నాడు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఎస్పీతో పాటు కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ సుజాత,ఆర్టీఓ వెంకటరమణ,స్థానిక కార్పొరేటర్ నూకల సరిత, మెడికల్ ఆఫీసర్ రామ్ ప్రసాద్, మొహమ్మద్ అలీ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పాల్వంచ సీఐ సతీష్,ఎస్సైలు నాగరాజు,జీవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామంలో వినూత్నంగా డికాల్బ్

**మొక్కజొన్న కంకులతో దేవాలయ గోపురం అలంకరణ - రైతుల్లో ఉత్సాహం**

**చింతకాని, ఏప్రిల్ 13. ప్రభాతవార్త**







నాగులవంచ గ్రామంలో సోమవారం బాయర్ కంపెనీ నిర్వహించిన మొక్కజొన్న ప్రదర్శన క్షేత్ర సందర్శన కార్యక్రమం విశేషంగా ఆకట్టు కుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కంపెనీ ప్రతినిధులు మొక్కజొన్న కంకులతో దేవాలయ గోపురం ఆకారంలో అద్భుతంగా పొలాన్ని అలంకరించారు. ఈ వినూత్న అలంకరణను చూసిన సందర్శకులు, రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు వ్యవసాయంపై ఆసక్తిని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మొక్కజొన్న కంకులతో గోపురం నిర్మాణం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు అశోక్ రెడ్డి, నారాయణ, భార్గవి డీకాల్బ్ 9217 రకం మొక్కజొన్న పంట యొక్క ముఖ్య లక్షణాలు మంచి వేరు వ్యవస్థ, బలమైన కాండం, సమానమైన మరియు నిండుగా ఉండే కంకులు ఉండటం వల్ల అధిక దిగుబడి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర రావు, డిస్ట్రిబ్యూటర్ రామ బ్రహ్మం ,మాట్లాడుతూ బలమైన వేరు వ్యవస్థ ఉండడం వల్ల వడగాలులకు, అకాలవర్షాలకు తట్టుకొని అధిక దిగుబడి వస్తుందని వివరించారు అలాగే కంపెనీ చేపట్టిన ఈ వినూత్న ప్రచార కార్యక్రమాన్ని గత నాలుగు రోజుల నుండి వివిధ చుట్టు పక్కల గ్రామాల రైతులు వీక్షిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అనేక మంది డీలర్లు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరితంగా, విజయవంతంగా జరిగింది.

## రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత : పోలీస్ కమిషనర్

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :**

రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణ నష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్,



సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి అరైవ్ అలైవ్ కార్య క్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ



సీట్ బెల్టులు ధరించాలన్నారు. ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, విద్యుత్ శాఖ (ఏఈ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు బాబోయ్ ఎండలు

**ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలు.**

**మధ్యాహ్నం కల్లా నిర్మానుష్యంగా ప్రధాన రహదారులు.**

**ఇళ్ల వద్దే సేద తీరుతున్న జనం.**

**చల్లటి పానీయాలతో.. దాహార్తి తీర్చుకుంటున్న ప్రజానీకం.**

**వేసవిలో జాగ్రత్తలు పాటించాలంటున్నా వైద్యులు.**

*ఏన్కూరు,ఏప్రిల్ 13, ప్రభాత వార్త :*

వేసవికాలం రాకముందే ఎండలు ఠారెత్తిస్తున్నాయి.గత కొన్ని రోజుల నుంచి ఎండలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.ఉదయం 8:00 గంటలకు భానుడి ప్రతాపం చూపటంతో భయాందోళన చెందుతున్నారు.వృద్ధులు ఇల్లు దాటి.. బయటకు రాని పరిస్థితి నెలకొంది.చిన్నా..పెద్ద తేడా తెలియకుండా అందరూ ఎండలకు భయపడుతున్నారు.జాతీయ రహదారులు మధ్యాహ్నం 12:00 గంటల తర్వాత నిర్మానుష్యంగా మారుతున్నాయి.దూరప్రాంతాలకు వెళ్లేవా రు ప్రయాణాలను పరిస్థితిని బట్టి నిలిపి వేసుకుంటున్నారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు ఉదయం 10:00 లోపు పనులు ము గించుకొని ఇళ్లకు చేరుకుంటున్నారు.వేసవి దాహంతో మూగజీవాలు సైతం అలమట్టించి పోతున్నాయి.భానుడి భగభగలతో ప్రజలు అల్లాడిపోతున్నా రు.జిల్లా వ్యాప్తంగా సుమారు 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నాయి.చం టి పిల్లలు..ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు. .స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఆప సోపాలు పడుతున్నారు.ప్రభుత్వ పాఠశాలలకు ఒంటి పూట బడులు పెట్ట డంతో విద్యార్థులు మధ్యాహ్నం వేళ ఇంటికి వచ్చేందుకు ఇబ్బందులు పడు తున్నారు.ఉద్యోగస్తులు ఉదయమే..ఆఫీసులకు వెళ్లి సాయంత్రం వరకు బ యటకు రాకుండా ఉంటున్నారు.వేసవి ఎండల తీవ్రత అధికంగా ఉండడం తో ఉక్కపోతతో జనం విలవిలలాడిపోతున్నారు.అవసరాల నిమిత్తం బయ టకు వెళ్లేవారు సైతం..త్వరగా పనులు ముగించుకొని మధ్యాహ్నం 12:00 గంటల లోపే ఇళ్లకు చేరుకుంటున్నారు.మూగ జీవాల సైతం..కాలవల్లో సేద తీరుతున్నాయి.మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో ప్రధాన రహదారుల్లో వేడి ఆవిరి కనిపిస్తుంది. ఎండలు బాబోయ్ ఎండలు..ఇప్పుడే ఇలా ఉం టే.. రోహిణి కార్తె సమయంలో పరిస్థితి ఏమిటి? అని ప్రజలు భయపడుతున్నారు.ఉక్కపోతతో పాటు..ఒక్క గంట కరెంటు పోతే ఇక ప్రజలు బాధలు వ ర్ణాతీతంగా మారుతున్నాయి.

ఏసీలు కూలర్ల ను ఆశ్రయిస్తున్న ప్రజలు :

ఉదయం 8:00 గంటల నుంచి భానుడి ప్రతాపం చూపించడంతో వేసవిలో ప లచటి దుస్తులు ధరించి..బయటకు వెళ్లి పనులు ముగించుకుని వస్తున్న ప్రజ లు..ఏసీలు..కూలర్లను ఆశ్రయించి సేద తీరుతున్నారు.బయటకు వెళ్లాలంటే నే భయపడిపోతున్నారు.ఎండ తాకిడికి వృద్ధులు ఆపసోపాలు పడుతూ ఇ బ్బందులు పడుతున్నారు.సాయంత్రం 5:00 గంటల తర్వాత కొద్దిగా వాతా వరణం చల్లబడితే తప్ప..ప్రజలు బయటికి రాలేకుండా ఉంటున్నారు.మధ్యా హ్నం 12:00 నుంచి సాయంత్రం 4:00 వరకు మరింత ఎండ వేడిమి ఉండ డంతో ప్రజలు భయపడి పోతున్నారు.

**చల్లటి పానీయాలు స్వీకరిస్తూ..**

వేసవి తీవ్రత ప్రారంభం కావడంతో ఇళ్లల్లోని ఉండేవారు..బయటకు వచ్చే వా రు చల్లని పానీయాలు స్వీకరిస్తున్నారు.శీతల పానీయాలు స్వీకరించడంతో పాటు రహదారుల వెంబడి ఉన్న తాటి ముంజలు కొనుగోలు చేస్తున్నారు.అ దే విధంగా కూల్ డ్రింక్స్ షాపుల వద్ద రద్దీగా కనిపిస్తుంది.వేసవిలో పోషక వి లువలు కలిగిన పుచ్చకాయలను కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్తున్నారు. కొంతమంది పుచ్చకాయ ముక్క 20 రూపాయలు చొప్పున కొనుగోలు చేసి తింటున్నారు.అదే విధంగా ఫ్రూట్ మిక్స్ పాయింట్ల వద్ద గ్లాసు పదిహేను రూ పాయలకు కొనుగోలు చేస్తున్నారు.చెరుకు రసం..కూల్ డ్రింక్స్..ద్రాక్ష..కర్బూ జా..అరటిపండు జ్యూస్..తదితర జ్యూసులను స్వీకరించి ఎండల తాకిడి నుంచి ఉపశమనం పొందుతున్నారు.కతోరా..సబ్జా నీళ్లు..మజ్జిగ స్వీకరించి ఉపశమనం పొందుతున్నారు.ద్విచక్ర వాహనదారులు సైతం బయటకు రా వడానికి సందేహిస్తున్నారు.కొంతమంది టోపీలు ధరించి. ప్రయాణాలు కొన సాగిస్తున్నారు.చల్లటి నిమ్మకాయ సోడాలు..కొబ్బరి బోండాలు..మజ్జిగ ప్యాకెట్లు కొనుగోలు చేసి శరీరంలో వేడిని తగ్గించుకునే ప్రయత్నాలు సాగిస్తున్నారు.

**వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి తీసుకురావాలని..చల్ల టి నీటిలోముంచిన తడి గుడ్డతో శరీరం తుడవాలని..శరీర ఉష్ణోగ్రత సాధార ణ స్థాయికి వచ్చేవరకు చేస్తుండాలని వైద్యులు తెలిపారు.ఫ్యాన్ గాలి..చల్ల టి గాలి తగిలేలా ఉంచాలని సూచిస్తున్నారు.ఉప్పు కలిపిన మజ్జిగ లేదా..చి టికెడు ఉప్పు కలిగిన గ్లూకోజ్ ద్రావణం..లేదా ఓఆర్ఎస్ రీహైడ్రేషన్ ద్రావణం తాగించాలన్నారు.వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రా గించకూడదన్నారు.వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు.

**వేసవిలో జాగ్రత్తలు పాటించాలి..**

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బాలకృష్ణ..నాగమణి.**

వేసవి నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బాలకృష్ణ..నాగమణి తెలిపారు.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత..వేడి గాలుపులు కారణంగా వడదెబ్బ..డి హైడ్రేషన్ కలిగే అవకాశాలు ఉంటాయని..ప్రజలు సూచనలు పాటించాలని వారు తెలి పారు.నీరు పళ్లరసాలు..కొబ్బరి నీళ్లు..మజ్జిగ..ద్రవ పదార్థాలు ఎక్కువగా తీ సుకోవాలని..లేత వరణం..తేలికైన కాటన్ దుస్తులు ధరించాలని..రోజు కనీస ము 15 గ్లాసులు నీరు తాగాలని సూచిస్తున్నారు.ఎండవేళ ఇంటిపట్టునే ఉం డాలని..బయటికి వెళ్లాల్సి వస్తే..గొడుగు..టోపీ వంటివి తీసుకెళ్లాలని తెలిపా రు.మండు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో బయటకు రావద్దని..సూర్య కిరణాలకు..వేడిగాలికి గురి కాకూడదన్నారు.మాంసాహారం తగ్గించి..మద్యం సేవించరాదని తెలిపారు.



# నిరుపయోగంగా మారిన లిఫ్ట్ ఇరిగేషన్

**మరమ్మత్తులు చేసి పునరుద్ధరించండి**

**!రైతుల ఆవేదనను పరిశీలించండి**

*కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

లక్షలాది రూపాయల వ్యయంతో రైతుల ప్రయోజనాలను ఆశించి ఏర్పాటుచేసిన ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా మారిందని అధికారులు దానికి సంబంధించిన మరువంతులు చేసి పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణిమండలం పరిధిలోనే విశ్వనాథపల్లి గ్రామంలో గల ఎత్తిపోతల పథకం ప్రస్తుతం పని చేయకపోవడంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, జిల్లా మంత్రులు రైతుల మొర ను ఆలకించి ఎత్తిపోతల పునర్నిర్మాణ పనులను చేపట్టాలని జిల్లా మంత్రులను రైతులు వేడుకుంటున్నారు. 2000లో విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బుగ్గ వాగు సమీపంలో సుమారు 12 లక్షల 32 వేల రూపాయల వ్యయంతో ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి రాజ్యసభ సభ్యులు ఎలమంచిలి రాధాకృష్ణమూర్తి తన వాటా నిధులుగా 7.12 /డి ఆర్ డి ఏ ద్వారా 5.20 లక్షలు రూపాయల తో ఈ ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి ఎలమంచిలి రాధాకృష్ణ, అప్పటి సుజాతనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. 107 మంది రైతులకు సంబంధించిన 200 ఎకరాలకు పైగా మాగాన్ని భూమి సాగులోకి వచ్చింది. మూడు చెరువులు ఈ ఎత్తిపోతల ద్వారా నింపి వాటి కిందనే ఉన్న పంట పొలాలను రైతులు కొంతకాలం పండించుకున్నారు. అయితే కొంతకాలం తర్వాత ఎత్తిపోతల పథకానికి సంబంధించిన విద్యుత్ మోటర్లు తరచుగా మరమ్మతులు కు చేరుకోవడంతో వాటిని పట్టించుకోకుండా రైతులు వదిలేశారు. దీంతో ఎత్తిపోతల పథకం పూర్తిగా నిర్వీరామమైంది. ఆచెరువుల కింద ఉన్న 200 ఎకరాలు భూములు కేవలం ఒక పంటకే పరిమితమై పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతుల మొర ను పరిగణంలోకి తీసుకొని ఎత్తిపోతల పథకానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి అందుబాటులో తేవాలని కోరుతున్నారు. 20 హెచ్ పి సామర్థం గల మోటార్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించకపోయారని, రైతులు తెలిపారు. ఈ విషయమై సోమవారం గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు ఆధ్వ ర్యంలో రైతుల బృందం సంబంధిత ఎత్తిపోతల పథకాన్ని సంబంధించిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇస్లావత్ రాజు మాట్లాడుతూ రైతుల ఆవేదనను అర్థం చేసుకొని సంబంధిత మంత్రులు ఎత్తిపోతలకు సంబంధించిన విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేయించి, రైతులకు అంద ుబాటులో తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఎత్తిపోతలకు సమీపంలో చెక్ డాం ఏర్పాటు చేయడంతో చెరువులను నింపేందుకు అవసరమైన నీటి నిల్వ ఉన్నాయని, తక్షణమే మోటర్ ఏర్పాటు చేసి రైతుల పంట భూములు సాగులోకి తీసుకురావాలని సర్పంచు రైతులు కోరారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది.

**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.**

**ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ లో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు.**

**గ్రామ సర్పంచ్ గుగ్గులోతు సుమలత..**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్.**

*ఏన్కూరు,ఏప్రిల్ 13, ప్రభాత వార్త :*

సమాజంలోని అంటరాని తనాన్ని నిర్మూలించేందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని సర్పంచ్ గుగ్గులోతు సుమలత..ఏన్కూరు వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్ అన్నా రు.మండల పరిధిలోని తిమ్మరావుపేట గ్రామంలో ఓం ఆదిత్య గాయత్రి స్కూ ల్ లో భారత రాజ్యాంగ నిర్మాత..భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతివేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఏప్రిల్ 14వ తేదీన పాఠశాలకు సెలవు ఉన్న నేపథ్యంలో..ముందుగానే ఈకార్యక్రమాన్ని ఏర్పా టు చేసి విద్యార్థులకు అంబేద్కర్ ఆశయాలపై అవగాహన కల్పించారు.ఈకా ర్యక్రమానికి ము ఖ్య అతిథులుగా తిమ్మరావుపేట గ్రామ సర్పంచ్ గుగ్గులోతు సుమలత..ఏనుకూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చి రాం నాయక్ హాజరై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వే సి నివాళులర్పించా రు.ఈ సందర్భంగా గుగ్గులోతు సుమలత..గుగ్గులోతు లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ..

హక్కుల ప్రదాత బడుగు..బలహీన వర్గాల అభ్యున్నతికి మ హిళలకు సమాన హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృ షి వెలకట్టలేనిదని వారు కొనియాడారు.ఆయన రాజ్యాంగం ద్వారా సమాజం లోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని వారు కొనియాడారు.ఆయ న స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని వారు సూచించారు.డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ యొక్క సేవలను గౌరవించే సమయం..అతని ఆదర్శాలను ప్రతిబింబిస్తుందని..సమాజం పై ఆయన నిరంతర ప్రభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరాని వారుగా పరిగణించబడే..పేద కుటుంబంలో పుట్టిన..ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు.సాంఘిక పరమైన..ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారని వారు అన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి..జాతి గర్వించే స్థాయికి ఎ దిగారని వారు కొనియాడారు.ఎన్నో ఉన్నత పదవులను సైతం తృణప్రాయం గా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతకి అంకితం చేసిన మహా నీయుడని వారు కొనియాడారు.అంబేద్కర్ కోరింది ప్రజాస్వామిక పంథా..ఆ శించింది ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం అని వారన్నారు.ఓటు హ క్కు..ఆయుధం..సామాన్యుడిని రాజుగా చేసే ఓటు అనే శక్తివంతమైన ఆ యుధాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు.ప్రతి విద్యార్థి అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని..బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరో హించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులందరూ జై భీమ్ అనే నినాదాలతో పాఠశాల ప్రాంగణాన్ని హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి రమేష్,ఉప సర్పంచ్ గొంది శ్రీను,వార్డ్ మెంబర్ సాయి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలు ఎదుగుదల కు పౌష్టికాహారం తీసుకోవాలిగ్రామ సర్పంచ్

*కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అవసరమని ప్రతిరోజు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తుందని చీమలపాడు గ్రామ సర్పంచ్ మా లోతు లలిత బా వ్ సింగ్ అన్నారు.మండల పరిధిలోని చీమలపాడు సెక్టార్ పరిధిలోని చీమలపాడు



గ్రామపంచాయతీ చీమలపాడు 1 అంగన్వాడీ కేంద్రం నందు సర్పంచ్ మాలోతు లలిత సమక్షంలో 8వ "పోషణ్ పక్వాడ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే పౌష్టికాహారం చాలా అవసరం ప్రతిరోజు పండ్లు కూరగాయలు ఇంట్లో వండిన ఆహారాన్ని ఇప్పించాలని అన్నారు. శరీరం ఎదుగుదలకు గుడ్లు పప్పులు, పాలు వంటి పౌష్టికాహారం ఇవ్వాలని రోజు తినే ఆహారంలో చిరుధాన్యాలను కూడా చేర్చుకోవడం అలవాటుగా చేసుకోవాలని కోరారు జంక్ ఫుడ్ తినకుండా చూసేటట్లుగా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని తెలిపారు ప్రతి నెల మీ బిడ్డను అంగన్వాడికి తీసుకొని వచ్చి బరువు ఎత్తు చెక్ చేయించుకుని తక్కువ బరువులో ఉంటే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించడంతోపాటు పిల్లలకి బాలామృతం అరటిపండు పప్పు అన్నం నెయ్యి సులభంగా లభించే ఆహార పదార్థాలు ఇవ్వాలన్నారు. బిడ్డ వయసు పెరుగుతున్న కొద్దీ ఆహారం మోతాదు పెంచి సమతుల్యమైన ఆహారం ఇప్పించడంతో బిడ్డ పెరుగుదలను గమనించుకోవాలని సూచించారు . అనంతరం అంగన్వాడి సెంటర్లో చిరుధాన్యాలతో వంటల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎం రమణ గర్భిణీలు బాలింతలు తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్ పి రంగమ్మ కే కోటమ్మ పాల్గొన్నారు

## బోరు నీరు దుర్వినియోగంపై ప్రజావాణిలో ఫిర్యాదు

*కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

పంచాయితీ బోరు నీరు దుర్వినియోగం అవుతుందని దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూమండల పరిధిలోని బజ్యా తండాగ్రామపంచాయతీకి చెందిన పలువురు సోమవారం ప్రజావాణి నందు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు లో బజ్యా తండా గ్రామ పంచాయతి పరిధిలోని మధురానగర్ తండా గ్రామానికి సంబంధించిన బోరు నీటిని అనధికారికంగా ఒక కాంట్రాక్టర్ కు మా గ్రామ పంచాయతి కి చెందిన ట్యాంకర్ ను గ్రామపంచాయతీ ఇచ్చినట్లు ఆరోపించారు.. ఆ ట్యాంకర్ ద్వారా గ్రామ పంచాయతి అవసరాలకు కాకుండా, ఆ కాంట్రాక్టర్ తన వ్యక్తిగత ఇతర అవసరాల కొరకు నీటిని తరలిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై గ్రామస్తులు అందరం కలిసి ప్రశ్నించగా, మాతో దురుసుగా ప్రవర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా, గ్రామ పంచాయతి అభివృద్ధికి తేడ్పాటు అందించాల్సిన సర్పంచ్ ఉప సర్పంచ్ గార్లు గ్రామస్తుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, వారు గ్రామస్తులను బెదిరింపులకు గురిచేస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతి ట్యాంకర్ ను కాంట్రాక్టర్ కు ఇవ్వడానికి ఎటువంటి అధికారిక అనుమతి లేదని గ్రామ పంచాయతి తీర్మానంలేకపోయినప్పటికీ, అనధికారికంగా వినియోగించబడుతున్నదని తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో మాట్లాడుతూ కాంట్రాక్టర్ ప్రైవేట్ వ్యక్తులు నీటిని వినియోగించుకోవటానికి వీల్లేదని దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలిపారు.




## ఇంటర్ లో రాష్ట్ర మూడో ర్యాంకు సాధించిన వర్షిత్

*కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

ఇంటర్మీడియట్ రెండో సంవత్సర ఫలితాలలో కారేపల్లి మండలం చీమలపాడు కు చెందిన ఎంపీసీలో పాటి వర్షిత్ 994/1000 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు. పాటి శ్రీనివాసరావుఉమ దంపతుల కుమారుడైన వర్షిత్ చిన్న తనం నుండే చదువు లో చురుకుగా ఉండే వాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు కావడంతో పిల్లల చదువుల కోసం జిల్లా కేంద్రం ఖమ్మం వచ్చి ప్రయివేటు హాస్టల్ పెట్టి తమ జీవనోధితోపాటు పిల్లలను చదివించారు. ఖమ్మం నారాయణ కళాశాలలో ఇంటర్ నభ్యసించిన వర్షిత్ తల్లి దండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించాడు.



మంచి కంప్యూటర్ ఇంజనీరింగ్ కావాలనే తన ఆకాంక్షను వర్షిత్ వెలిబుచ్చాడు. వ్యవసాయరంగానికి సాంకేతను జోడించి రైతన్నలను తోడ్పాదాలని ఉందన్నారు.

## వేసవిలో ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

### ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### డాక్టర్ హారిక, డాక్టర్ రంజిత్ కుమార్

*కామేపల్లి,ఏప్రిల్ 13 ప్రభాతవార్త :*

వేసవికాలం దృష్ట్యా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కె.హారిక, డాక్టర్ రంజిత్ కుమార్ కోరారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేస వి జాగ్రత్తలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అవసరమైన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ



చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతు న్నందున,ఎండ తీవ్రతను దృష్టిలో ఉం చుకొని వడదెబ్బ తగల కుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని,ఎండలో బయట తిరగవద్దని,అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని,చి న్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమి తం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీ రు తీసుకోవాలని,వదులుగా ఉన్న దుస్తు వులను ధరించాలని,బయటికి వెళ్ళేట ప్పుడు గొడుగు, టోపిని,నన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని అన్నారు. ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణా లు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పా టు ఓ.ఆర్.ఎస్.ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపా డుకోవచ్చన్నారు.అధిక మంస కృత్తులు కలిగిన ఆహారాన్ని,నిల్వ ఆహారాన్ని తినవ ద్దని,నిలిపి ఉంచిన వాహనంలో పిల్లల ను లేదా పెంపుడు జంతువులను వదిలి వేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నా రు.అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య ఉప కేంద్రం కు తీసుకెళ్లాలని కోరారు.అదే విధంగా వారికి సహాయం అంద వరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే వి ధంగా జాగ్రత్త వహించాలని కోరారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్య క్రమంలో హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు,డీపీ ఎంఒ బి.కృష్ణ, స్టాఫ్ నర్స్ పుష్పలత, దీన కుమారి, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు వెంకటరమణ, ఉష, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు జి.తిరుమలయ్య,శ్రీనివాసరా వు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## రైతులు ఒకే మొబైల్ నెంబర్ నమోదు చేసుకోవాలి

### కామేపల్లి ఏవో తారా దేవి

*కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ థకాలు,ఎరువుల కొనుగోలు ప్రక్రియను సులభతరం చేయ దానికి రైతు భరోసా,ఫార్మర్ రిజిస్ట్రేషన్,ఎరువుల బుకింగ్ యాప్ లలో ఒకే మొబైల్ నెం బర్ ను నమోదు చేసుకోవాల ని కామేపల్లి మండల వ్యవసా య శాఖ అధికారి బి.తారా దేవి సోమవారం కోరారు.మొబైల్ నెంబర్లు వేరు వేరు ఉన్న లేదా పాత మొబైల్ నెం బర్ అందుబాటు లేక పోయి నా వెంటనే సంబంధిత వ్యవ సాయ విస్తరణ అధికారులను సంప్రదించి మొబైల్ నెంబర్లను ఆమె కోరారు.ఈ విధంగా చేసుకోలేకపోతే భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ సమయం లో సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉం టుందని అన్నారు.ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని,మొబైల్ నమోదు కార్యక్రమం ను క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి దగ్గరికి వెళ్లి గ్రామాల్లో చేపడు తున్న మొబైల్ నెంబర్ అప్డేష న్ కార్యక్రమంలో నమోదు చేసుకోవాలన్నారు.రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డులతో తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారు లను సంప్రదించి మొబైల్ నెంబర్లను అప్డేట్ చేసుకోవాలని కోరారు.ఈ ప్రక్రియ కొరకు ఈనెల 20 చివరి తేదీ అన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### సంఘ పతాకాన్ని ఆవిష్కరించిన మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు

*కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :*



యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్స వ వేడుకల ను సోమవారం కామేపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు.వేడుకలను పు రస్కరించుకొని సాతాని గూడెం పాఠశాల లో సంఘ పతాకాన్ని మండల అధ్యక్షులు నల్లమో తు శ్రీనివాసరావు ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్స వ వేడుకల విశిష్టతను, సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన పోరాటా లు,సాధిం చిన ప్రగతిని వివరిం చారు. ఉపాధ్యాయుల సమస్యల పరి ష్కారం కొరకు యుటిఎఫ్ రాజీలేని పోరా టాలు నిర్వహిసు ్తందన్నా రు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు,బి.వేణు, సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యం

### కోమటిపల్లిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మద్దెల బిక్షపతి గౌడ్

*ఇనుగుర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:*

మండుతున్న ఎండలు, వడగాల్పుల నుంచి ప్రజలకు, ప్రయాణికులకు ఉపశమనం కల్పించేందుకు ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ముందుకొచ్చింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మద్దెల బిక్షపతి లాంఛనంగా ప్రారంభించారు. స్వయంగా కుండల్లో నీళ్ల నింపి బాటసారులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రోజురోజుకూ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రంలో కొత్త మట్టి కుండలను ఏర్పాటు చేయడమే కాకుండా, వాటిలో చల్లటి మినరల్ వాటర్ను అందు బాటులో ఉంచామని తెలిపారు. భానుడి భగభగలకు అల్లాడిపోతున్న బాటసారులు, వ్యవసాయ కూలీలు, గ్రామస్తులు ఈ సౌకర్యాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా ఎండవేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్లావత్ బాబు, వార్డు సభ్యులు ఇస్లావత్ బాలు, నీలం వెంకన్న, మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, యాకమూర్తి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

అంగన్వాడి కేంద్రంలో పాలిచ్చే తల్లులకు శిశువుల పోషణ పై సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు పరిపూర్ణ అవగాహన కల్పించాలని కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి ౣ అన్నారు. పోషణ పక్వడ కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ వార్డు రైటర్ బస్తి గొల్లగూడెంలోని రెండు, మూడు అంగన్వాడి సెంటర్లలో నిర్వహించిన ఓషన్ పక్వాడ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి ౣ హాజరయ్యారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహిళలు, గర్భిణీలు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలు ఉన్న సమతుల్య ఆహారం అందిస్తేనే భవిష్యత్తులో రోగాలు దరి చేరవని సూచించారు. ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. పోషకాహారం వల్ల కలిగే ఆరోగ్యం గురించి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు.



అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు ఎంత బరువు ఉన్నారో చూసి పత్యేక రిజిస్టర్ లో నమోదు చేసుకుని, పోషకాహార నిపుణులచే అవగాహన కల్పించాలని కోరారు. కిషోర బాలికలకు రక్తహీనత పరీక్షలు జరిపి పోషకాహర ఆహారం తీసుకోవాలని, పిల్లలు గర్భిణీలు బాలింతలు కౌమార దశలోని బాలికలు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. అనంతరం అక్షరాభ్యాసము అన్నప్రాసన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, తల్లులు, పిల్లలు, కమిటీ సభ్యులు డివిజన్ ప్రజలు, అంగన్వాడీ టీచర్స్ సౌజన్య, మెర్సి హాజరైనారు.

## గ్యాస్ ఏజెన్సీ మార్పుతో ఇబ్బందులు పడుతున్నాం...

**- కలెక్టర్‌ని కలిసిన సర్పంచ్ లావుడ్య పూర్ణ**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

లక్ష్మీ ౣదేవిపల్లి మండలం ఉమ్మడి రేగళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని రేగళ్ల, పెద్ద తండా, బావోజీ తండా, హరియ తండా, దుద్యా తండా గ్రామాలకు చెందిన ప్రజలు గత 20 సంవత్సరాలుగా సత్యసీల్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఇండియన్ గ్యాస్ సేవలను పొందుతున్నారు. పంచాయతీలో సుమారు 2000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.అయితే, ఈ సంవత్సరం జనవరి నెలలో ఈ కనెక్షన్లను ఆళ్లపల్లి మండలంలోని శ్రీ సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీకి మార్చడం జరిగింది. ఈ ఏజెన్సీ సుమారు 55 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్యాస్ సిలిండర్ తీసుకురావడానికి దూర ప్రయాణం చేయాల్సి రావడం, అలాగే రీఫిల్ కోసం కనీసం ఒక నెల రోజుల పాటు వేచి చూడాల్సి రావడం వల్ల ప్రజల దైనందిన జీవితంపై తీవ్ర ప్రభావం



పడుతోంది. ఈ సమస్య గ్రామ ప్రజలకు పెద్ద భారంగా మారింది.ఈ నేపథ్యంలో ఉమ్మడి రేగళ్ల గ్రామ ప్రజల వినతిమేరకు, వారి సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో సర్పంచ్ లావుడ్య పూర్ణ జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను ప్రస్తుతం ఉన్న శ్రీ సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీ నుండి మళ్లీ సత్యసీల్ గ్యాస్ ఏజెన్సీకి మార్చేందుకు సంబంధిత ఇండియన్ గ్యాస్ సేల్స్ మేనేజర్‌కు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గ్రామ ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు.

## "అరైవ్ అండ్ అలైవ్" రోడ్డు భద్రతపై గ్రామ సభలు

పాల్వంచ టౌన్ ,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో "అరైవ్ అండ్ అలైవ్" రోడ్డు భద్రతపై పాల్వంచ మండలంలోని 36 గ్రామపంచాయతీలలో సోమవారం గ్రామ సభలు నిర్వహించబడ్డాయి. ఈ సభలు సంబంధిత గ్రామాల గౌరవ సర్పంచుల అధ్యక్షతన కొనసాగాయి.కేశవపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ బొగ్గ నారాయణ మరియు పాల్వంచ రూరల్ ఎస్ఐ శ్రీ భూక్య సురేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రాణాలకు ప్రమాదకరమని, స్కూల్లకు వెళ్లే విద్యార్థులకు వాహనాలు ఇవ్వకూడదని, అవసరమైతే తల్లిదండ్రులే వారిని స్కూల్కు తీసుకెళ్లాలని సూచించారు. టూ వీలర్పై ప్రయాణించే ఇద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని



చెప్పారు.అలాగే అతివేగం ప్రమాదాలకు కారణమవుతుందని, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. డ్రైవర్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి విరామం తీసుకోవాలని, రోడ్డు భద్రత నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.గ్రామపంచాయతీ కమిటీలు ప్రజలకు నిరంతరం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని అధికారులు పేర్కొన్నారు. ఈ గ్రామ సభల్లో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కమిటీ సభ్యులు మరియు మండల స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఆహ్వానం

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పాల్వంచలో ఘనంగా నిర్వహించనున్నట్లు అఖిల భారత ఎస్సీ/ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ప్రకటించింది.సంఘం పాల్వంచ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న ఉదయం 10 గంటలకు పాల్వంచ బీసీఎం రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా ప్రజలందరూ పాల్గొని మహనీయునికి గణనీయమైన నివాళులు అర్పించాలని సంఘం ప్రతినిధులు పత్రికా సమావేశం ద్వారా కోరారు.ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు కాల్వ ప్రకాశరావు,అధ్యక్షులు కాల్వ భాస్కర్ రావు, నాయకులు రాజేంద్ర కుమార్, వసుమల్ల సుందర్రావు, పుష్పరాజు, కాల్వ అశోక్, జూపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రతపై గ్రామ సభ..

**- పాల్గొన్న 2 టౌన్ సీఐ ప్రతాప్..**

రుద్రంపూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



రుద్రంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బానోత్ కేస్లీ అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై గ్రామ సభ నిర్వహించబడింది. ఈ గ్రామ సభకు సి.ఐ, ఎస్.ఐ, గ్రామస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు గ్రామస్తులు హాజరు కావడం జరిగింది. ఈ గ్రామ సభలో రోడ్డు భద్రతపై గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## రేణుక చౌదరి సమక్షంలో జేపీసీ సమస్యలపై ప్రతినిధి పత్రం సమర్పణ

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 13,ప్రభాతవార్త:



పాల్వంచ పర్యటనకు విచ్చేసిన కాంగ్రెస్ నాయకురాలు రేణుక చౌదరి కు జేఏసీ నాయకులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతినిధి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యాజమాన్యం ద్వారా దక్కాల్సిన హక్కులు ఇప్పటివరకు అందలేదని, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.రేణుక చౌదరి కార్మికులకు ప్రత్యేకంగా సమయం కేటాయించి వారి సమస్యలను కూలంకషంగా విన్నారు.కార్మికుల పక్షాన తాను నిలబడతానని, వారి సమస్యల పరిష్కారానికి ముందుండి నాయకత్వం వహిస్తానని హామీ ఇచ్చినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు.అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సమక్షంలోనే కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, బెదిరింపులు,టెర్మినేషన్ ఆర్డర్ కాపీల విషయాలను కూడా వివరించినట్లు తెలిపారు.ఈ అంశాలపై స్పందించిన రేణుక చౌదరి,కార్మికులకు అన్యాయం జరగకుండా తాను కట్టుబడి ఉంటానని, వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. కార్మికులు చేపట్టిన సమ్మె న్యాయమైనదేనని,ఇది శాంతియుత పోరాటమని, ఎవరూ అధైర్యపడవద్దని నాయకులు పిలుపునిచ్చారు. పుకార్లను నమ్మకుండా ఐక్యంగా పోరాటాన్ని కొనసాగించాలని సూచించారు.



## ప్రతివాహన దారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి...

**- అవగాహనా లేమితోనే ప్రమాదాలు...**

**- కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్**

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలనేనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతివాహన దారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్ అన్నారు. అరైవ్‌అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా సోమవారం 25వ డివిజన్ లో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను నియంత్రిచ్చవచ్చుని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆరు రోజుల షెడ్యూల్ గురించి వివరించడం జరిగింది ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని కోరడం జరిగింది. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సైలు రాకేష్, విజయ, 25వ డివిజన్ కార్పొరేటర్ కనుకుంట్ల శీను, బస్తి వాసులు పాల్గొన్నారు.

